తొలివార్త

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

www.tolivaartha.com

తెలుగు దిన పత్రిక

www.epaper.tolivaartha.com

best deal

HEALTH & WEALTH

"అవకాశాలను సృష్టించడం, ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడం."

We create opportunities | 9640707117 (What's up only)

ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ సంపుటి : 02 సంచిక : 170 సోమవారం 26 - 10 - 2026 వెల : 4/- పేజీలు : 08

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు సమావేశం వాయిదా

- మహారాష్ట్రకు సీఎం రేవంత్ రెడ్డి
- సోమవారం జరగాల్సిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు సమావేశం వాయిదా
- తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు బోర్డు నిర్ణయం
- సీఎం రేవంత్ రెడ్డి ముంబై పర్యటన కారణంగా అధికారులు హాజరుకాలేరని వెల్లడి
- మంగళవారానికి సమావేశాన్ని తిరిగి షెడ్యూల్ చేసిన కేఆర్ఎంబీ



తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 25 :

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణా నదీ జలాల పంపిణీపై చర్చించేందుకు సోమవారం (అక్టోబర్ 26) జరగాల్సిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) 21వ సమావేశం వాయిదా పడింది. తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఈ భేటీని మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు బోర్డు ప్రకటించింది.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ముంబై పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరు కాలేరని తెలంగాణ ఇంజనీర్-ఇన్-చీఫ్ కేఆర్ఎంబీకి లేఖ ద్వారా తెలియజేశారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టుకు సంబంధించిన కీలక చర్చల నిమిత్తం ముఖ్యమంత్రి మహారాష్ట్రకు వెళుతున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ కారణం చేత సమావేశాన్ని వాయిదా వేయాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న - మిగతా 2 లో



కేంద్ర నిధులపై తెలంగాణ సర్కార్ ఫోకస్

- అధికారులకు సీఎస్ సంజయ్ జాజు కీలక ఆదేశాలు
- కేంద్ర ప్రాయోజిత పథకాలపై సీఎస్ సంజయ్ జాజు సమీక్ష
- నిధుల రికవరీ, వినియోగం వేగవంతం చేయాలని ఆదేశం
- హైదరాబాద్ సచివాలయంలో ఉన్నతాధికారులతో సమావేశం

తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 25 :

కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రాష్ట్రానికి అందాల్సిన నిధులను సత్వరమే రాబట్టి, వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని - మిగతా 2 లో

టీజీ-ఐపాస్‌పై సైబర్ దాడి నిలిచిపోయిన పారిశ్రామిక సేవలు



- తెలంగాణ కీలక పోర్టల్ టీజీ-ఐపాస్‌పై సైబర్ దాడి
- సర్వర్‌ను హ్యాక్ చేసి డేటాబేస్‌ను ఎన్‌క్రిప్ట్ చేసిన నేరగాళ్లు
- రాన్‌సమ్‌వేర్ దాడిగా నిర్ధారణ.. కేసు నమోదు చేసిన సైబర్ బ్యూరో
- పరిశ్రమల శాఖ ఫిర్యాదుతో ఐటీ చట్టం కింద దర్యాప్తు ప్రారంభం
- సేవలు పునరుద్ధరించేందుకు అధికారుల ప్రయత్నాలు

తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 25 :

తెలంగాణ ప్రభుత్వానికి చెందిన కీలకమైన టీజీ-ఐపాస్ పోర్టల్‌పై సైబర్ దాడి జరిగింది. రాష్ట్రంలో పారిశ్రామిక అనుమతులను సులభతరం చేసే ఈ 'గవర్నమెంట్ - మిగతా 2 లో

నమో ఘాట్‌లో భారత వాయుసేన ఎయిర్ షో



- విన్యాసాలను వీక్షించిన ప్రధాని మోదీ
- ఉత్తర్‌ప్రదేశ్ వారణాసిలో భారత వాయుసేన 94వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టిన వైమానిక ప్రదర్శన ముగిసింది
- నమో ఘాట్ వద్ద జరిగిన ముగింపు వేడుకలకు ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు

తొలివార్త,ఢిల్లీ, అక్టోబర్ 25 :

భారత వాయుసేన 94వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తర్‌ప్రదేశ్ వారణాసిలో వైమానిక ప్రదర్శన చేపట్టింది. నమో ఘాట్ వద్ద జరిగిన ముగింపు వేడుకలకు ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఆయన వెంట రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, యూపీ గవర్నర్ ఆనందీ బెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉన్నారు. ఈ సందర్భంగా వాయుసేన - మిగతా 2 లో



సౌదీ మక్కాలో క్షిపణి ముప్పు

- అధికారుల అత్యవసర హెచ్చరిక
- భారతీయులకు ఎంబసీ కీలక సూచనలు
- సౌదీ అరేబియాలో మక్కా, జెద్దా, తాయిఫ్ ప్రాంతాల్లో వైమానిక దాడులు జరిగే అవకాశం ఉందంటూ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు
- తర్వాత ప్రమాదం తొలగిపోయిందని ప్రకటించారు

తొలివార్త,ఢిల్లీ, అక్టోబర్ 25 :

పశ్చిమాసియా ప్రాంతంలో యెమెన్‌కు చెందిన హూతీ తిరుగుబాటుదారుల దాడులు తీవ్రరూపం దాల్చడంతో సౌదీ అరేబియాలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. శనివారం సౌదీ పవిత్ర నగరమైన మక్కాలో వైమానిక దాడులు జరిగే అవకాశం ఉందంటూ అధికారులు అత్యవసర హెచ్చరికలను జారీ చేశారు. ఆ తర్వాత - మిగతా 2 లో

ఉగ్రవాదాన్ని రాజకీయ సాధనంగా ఉపయోగించడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు



- విదేశాంగ మంత్రి జైశంకర్
- ఉగ్రవాదం ప్రపంచ శాంతికి ప్రాణాంతకమైన ముప్పు అని విదేశాంగ మంత్రి అన్నారు
- ప్రపంచ దేశాలు దృఢ సంకల్పంతో ఏకమై దీనిని ఎదిరించాలని పిలుపునిచ్చారు

తొలివార్త,ఢిల్లీ, అక్టోబర్ 25 :

ఉగ్రవాదాన్ని రాజకీయ సాధనంగా వాడుకోవడాన్ని అంగీకరించబోమని విదేశాంగ మంత్రి - మిగతా 2 లో

సామాన్యుల కృషికి వందనం చేయడమే 'మన్ కీ బాత్'

- ఇది ఒక తీర్థయాత్ర లాంటిది: 12 ఏళ్ల ప్రస్థానంపై ప్రధాని మోదీ
- 12 ఏళ్లు పూర్తి చేసుకున్న 'మన్ కీ బాత్' రేడియో కార్యక్రమం
- ఈ ప్రయాణం ఒక తీర్థయాత్ర లాంటిదని అభివర్ణించిన మోదీ
- సామాన్యుల అసాధారణ కృషిని దేశం ముందుంచే గొప్ప అవకాశమని వెల్లడి
- శ్రోతలు చూపిన ఆత్మీయత, అనురాగం తనకు అమూల్యమైన ఆస్తి అని వ్యాఖ్య
- కుటుంబ సభ్యుడిలా దేశ ప్రజలతో కనెక్ట్ అయ్యే అవకాశం లభించిందన్న ప్రధాని



తొలివార్త,ఢిల్లీ, అక్టోబర్ 25 :

తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన అనుభవాలను పంచుకున్నారు. ఈ ప్రయాణం తనకు ఒక 'తీర్థయాత్ర' లాంటిదని, దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో సామాన్యులు చేస్తున్న అసాధారణమైన కృషిని గౌరవించుకునే మార్గమని ఆయన అభివర్ణించారు. నేడు ప్రసారమైన - మిగతా 2 లో



ఎక్కువ మంది పోటీపడితే వేలం పాట

- పంచాయతీ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటిపరకు 43 ఏళ్లుగా స్థానిక ఎన్నికల్లో పోటీ లేకుండా అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నారు
- ఎవరికి పదవి ఇవ్వాలనేది గ్రామస్థులే నిర్ణయిస్తారు

తొలివార్త,అమరావతి, అక్టోబర్ 25 :

రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల జోరు కొనసాగుతుంది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ 2026 అక్టోబర్ 21న ప్రారంభమై, అక్టోబర్ 23 సాయంత్రం 5 గంటలకు ముగిసింది. ఈ క్రమంలో ఎంతో మంది అభ్యర్థులు నామినేషన్లు జారీ చేశారు. ఈ ఎన్నికల్లో విజయం కోసం తమ అదృష్టాన్ని పరీక్షించుకునే వాళ్లు కొందరైతే కొన్ని - మిగతా 2 లో

ఇప్పుడు జరుగుతున్నది గ్యాంగ్ వార్ మాత్రమే



- రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి
- రెండు కుటుంబాలకు చెందిన గ్యాంగులు రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నాయన్న విజయసాయి
- అధికార పార్టీ, పోలీసులు, రెవెన్యూ అధికారులు నామినేషన్లు చించేస్తున్నారని ఆరోపణ
- 2021 నాటి వైసీపీ అరాచకం కంటే పదింతల అరాచకం ఇప్పుడుందని విమర్శలు
- రాష్ట్ర అభివృద్ధికి మూడో రాజకీయ ప్రత్యామ్నాయమే పరిష్కారమని పునరుద్ఘాటన

తొలివార్త,అమరావతి, అక్టోబర్ 25 :

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల పేరుతో జరుగుతున్నది ఎన్నికలు కాదని, కేవలం గ్యాంగ్ వార్ మాత్రమేనని ఆయన ధ్వజమెత్తారు. రెండు కుటుంబాలకు చెందిన గ్యాంగులు రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తున్నాయని ఆరోపించారు. - మిగతా 2 లో

బంగాళాఖాతంలో వాయుగుండం వేగంతో కదులుతున్న 'అర్నబ్'

- బంగాళాఖాతంలో వాయుగుండం స్థిరంగా కదులుతోంది
- గంటకు 5 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం ముందుకు కదులుతోందని వాతావరణ శాఖ తెలిపింది
- ఇది తీవ్ర వాయుగుండంగా సోమవారానికి తుపానుగా బలపడతుందని అధికారులు హెచ్చరించారు
- అక్టోబర్ 28న ఏపీ తీరాన్ని తాకవచ్చని అంచనా
- తీరం దాటే సమయంలో గంటకు 115-125 కి.మీ వేగంతో గాలులు
- ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఒడిశా తీరాలకు 'ప్రీ-సైక్లోన్ వాచ్' జారీ



తొలివార్త,అమరావతి, అక్టోబర్ 25 :

బంగాళాఖాతంలో వాయుగుండం స్థిరంగా కదులుతోంది. ప్రస్తుతం విశాఖకు 880 కిలోమీటర్లు, కాకినాడకు 980 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 1,080 కి.మీ, బాపట్లకు 1,150 కి.మీ, దూరంలో ఇది కేంద్రీకృతమైంది. గంటకు 5 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం ముందుకు కదులుతోందని వాతావరణ శాఖ తెలిపింది. నేడు ఇది తీవ్ర వాయుగుండంగా రూపాంతరం చెందుతుందని వెల్లడించింది. సోమవారానికి తుపానుగా బలపడతుందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించారు.ఈనెల 27న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉందని తెలిపారు. ఈనెల 28 ఉదయానికి అతి తీవ్ర తుపానుగా బలపడి, మధ్యాహ్నానికి బాపట్ల-విశాఖ మధ్య తీరం దాటే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తీరం దాటే సమయంలో గంటకు గరిష్ఠంగా 140 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ఈ తుపానుకు బంగ్లాదేశ్ సూచించిన 'అర్నబ్' పేరు పెట్టిన విషయం తెలిసిందే.హోంమంత్రి కీలక ఆదేశాలు: తుపాను పొంచి ఉండటంతో రాష్ట్ర యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి అనిత అధికారులను ఆదేశించారు. వచ్చే 5 రోజులు ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సోమవారం నుంచి విస్తారంగా వర్షాలు.. మంగళ, బుధవారాల్లో కోస్తాంధ్ర జిల్లాల్లో - మిగతా 2 లో

సంపాదకీయం

మితవాదులకు ఊతం

నెల క్రితం మొదలైన ఫ్రాన్స్ విద్యార్థి ఉద్యమం తగ్గుముఖం పట్టకపోగా, బలపడుతోంది, సమాజంలోని ఇతర వర్గాల ప్రత్యక్ష, పరోక్ష మద్దతుతో విస్తరిస్తోంది. స్కూళ్ళ స్థితిగతులను మెరుగుపరచాలంటూ మొదలైన నిరసనలకు తోడుగా పెరుగుతున్న ఇంధన ధరలు, క్షీణిస్తున్న ప్రజాసేవలు, ఖరీదవుతున్న ఇళ్ళు ఇత్యాది పలు సమస్యలు ఈ నిరసనలకు ఆజ్యంపోస్తున్నాయి. పారిస్ సహా అనేకనగరాల్లో విధ్వంసకాండ, లూటీలు సాగుతూ, వారసత్వ సంపదగా ఫ్రాన్స్ సగర్వంగా చెప్పుకొనే పలు అద్భుతమైన భవనాలు సైతం తగలబడిపోవడం ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తోంది. కార్మికసంఘాలు, రైతులు, సామాన్యప్రజలు కూడా వచ్చిచేరడంతో, కేవలం నెలరోజుల్లో ఈ ఆందోళన స్వరూపమే మారిపోయింది. అత్యంత కర్కశంగా ఈ నిరసనలను అణచివేయబోతున్నానంటూ ఫ్రాన్స్ అధ్యక్షుడు చేస్తున్న హెచ్చరికలతో మరింత హింసాయుతమైన పరిణామాలు చూడవలసి రావచ్చు.ఫ్రాన్స్‌లో విధ్వంసానికి వలసదారులే కారణమంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు యూరప్‌లోని చాలా దేశాల నాయకులకు సమధికోత్సాహాన్నిచ్చాయి. 'ఫ్రాన్స్ తగలబడుతోంది.. పూర్తిభిన్నమైన మరో ప్రపంచం నుంచి, గుండెలనిండా ద్వేషాన్ని నింపుకున్న వారి వలసలు, ఒకప్పుడు గొప్పగా వెలిగిన ఈ దేశాన్ని ముక్కలు చేశాయి. ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా, సరిహద్దులు మూసివేయండి, మీ దేశాన్ని కాపాడుకోండి' అని ట్రంప్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మధ్యంతర ఎన్నికల్లో ఉభయసభల్లోనూ ఉన్న ఆ కాస్త మెజారిటీ కూడా రిపబ్లికన్ పార్టీ కోల్పోనుందన్న సంకేతాల నేపథ్యంలో, ఫ్రాన్స్ దారుణపరిస్థితులను చూపి అమెరికా జనాన్ని రెచ్చగొట్టడం ట్రంప్‌కు అవసరం. అమెరికా ఘనమైన వారసత్వాన్ని కాపాడి, దానిని గ్రేట్ ఎగైన్ చేయడానికే తాను వలసలను అడ్డుకుంటున్నానని, లేనిపక్షంలో మనమూ ఫ్రాన్స్‌లాగా కూలిపోతామని ఆయన సూచిస్తున్నారు. వర్ధమాన దేశాల కోసం ఐరోపా సరిహద్దులను తెరవడానికి పాశ్చాత్య ఉదారవాదులు కారణమనీ, మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెస్‌ను డెమోక్రాట్లు కనుక కైవసం చేసుకుంటే, ఫ్రాన్స్‌కు పట్టిన దుర్గతే తమకూ పడుతుందని అమెరికన్ ఓటర్లు గుర్తించాలని ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సలహా ఇచ్చారు.ఫ్రాన్స్ ఎంతో ఉదారంగా వలసలను అనుమతించడమే ఈ మహాఘోరానికి కారణమన్న రీతిలో యూరప్‌లోని ట్రంప్ తరహా నాయకులంతా వ్యాఖ్యలు చేస్తున్నారు. వలసలు ఒక్కటే ఫ్రాన్స్ తగలబడటానికి కారణమా? అన్న ప్రశ్నను అటుంచితే, ఫ్రాన్స్‌తో పాటు ఎన్నికలు జరగబోతున్న స్పెయిన్, ఇటలీ, పోలాండ్, గ్రీస్‌లలో వలసవ్యతిరేక వాదనలతో మితవాదులు రాజకీయంగా లబ్ధిపొందేందుకు తెగ ప్రయత్నిస్తున్నారు. యూరప్ అంతటా ఆయాదేశాల్లో అశాంతికి అనేక కారణాలు ఉన్నప్పటికీ, ప్రజాసమస్యలన్నీ వెనక్కుపోయి, వలసలు, మతం చుట్టూ విమర్శలు ప్రధానంగా సాగుతున్నాయి. కమ్యూనిస్టులూ, సోషలిస్టులూ ఈ హింసకు కారణమనీ, దీనివెనుక ఒక అంతర్జాతీయ నెట్‌వర్క్ ఉన్నదంటూ మరికొందరు కుట్రసిద్ధాంతాలు తెరమీదకు తెస్తున్నారు. భారతదేశంలో సీజేపీ ఉద్యమాలకూ, ఫ్రాన్స్ విద్యార్థి నిరసనలకూ మధ్య ఆశయాల్లో ఆదర్శాల్లో గల పోలికలను పక్కనబెట్టి ఇదంతా ఐదుఖండాల్లో, యాభైఐదుకుపైగా సంస్థల సమన్వయంతో సాగుతున్న అంతర్జాతీయ కుట్ర అని ఒక అమెరికన్ చానెల్ వాదిస్తోంది. ఇరాన్‌తో ఎడతెగని యుద్ధం చేస్తూ ఇంధనం, ఎరువుల కొరతకు కారణమై ప్రపంచాన్ని ఆర్థికసంక్షోభంలోకి నెట్టినవారే ఈ తరహా ఆందోళనల వెనుక విచ్చిన్నకరశక్తులున్నాయని ప్రచారం చేయడం విచిత్రం.ఫ్రాన్స్‌లో మరో ఆర్నెల్లలో అధ్యక్ష ఎన్నికలు జరగబోతున్నందున ఈ అల్లర్లు కచ్చితంగా ఫలితాలపై ప్రభావం చూపుతాయి. పలుసర్వేల్లో ఇప్పటికే ముందంజలో ఉన్న పచ్చిమితవాద నేషనల్ ర్యాలీ నాయకురాలు మెరినే లీపెన్‌కు ఇవి మరింత లబ్ధిచేకూర్చవచ్చు. భారతదేశంలో వివిధరాష్ట్రాల్లో అత్యంత దుర్భరమైన స్థితిలో ఉన్న స్కూళ్ళ చిత్రాలను సీజేపీ నాయకులు కొందరు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన సంగతి తెలిసిందే. ఫ్రాన్స్‌లోనూ దాదాపు ఇటువంటి పరిస్థితులే ఉన్నాయి. సగానికిపైగా స్కూళ్ళు అరవైయేళ్ళకు పైబడినవే. టీచర్ల కొరత, కారుతున్న పైకప్పులు, కిటకిటలాడుతున్న తరగతి గదులతో ఫ్రాన్స్‌లో సైతం బడులు కడుదయనీయస్థితిలో ఉన్నాయన్నది వాస్తవం. నిరసనకారుల డిమాండ్లలో అత్యధికం సరైనవేనని అంగీకరిస్తూనే, పరిష్కారాలు చూపడం కాక, ఉద్యమాన్ని కఠినంగా అణచివేస్తానని మేక్రాన్ ప్రతిజ్ఞలు చేయడం విచిత్రం.

ఇప్పుడు జరుగుతున్నది గ్యాంగ్ వార్ మాత్రమే

మొదటిపేజీ తరువాయి - ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల పేరుమీద జరుగుతున్నది గ్యాంగ్ వార్ మాత్రమే. బీహార్‌ను మించి పోయి, రెండు కుటుంబాలకు చెందిన ఒక హిందూ కుల గ్యాంగ్, మరో మైనారిటీ మతానికి చెందిన గ్యాంగ్‌లు మన రాష్ట్రాన్ని రావణ కాష్టం చేస్తున్నాయి" అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఈ రెండు కుటుంబ గ్యాంగులకు అధికారం దక్కకుండా చేస్తే తప్ప ఏపీలో ప్రజలకు రక్షణ ఉండదని స్పష్టం చేశారు. రాష్ట్రానికి అభివృద్ధి కేవలం మూడవ ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీ వలనే సాధ్యమవుతుందని, అదే ఏపీకి శరణ్యమని విజయసాయిరెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. "అధికార పార్టీ, పోలీసులు, రెవెన్యూ అధికారులు.. ఈ ముగ్గురు కలిసి ఒక కూటమిగా ఏర్పడి, స్థానిక ఎన్నికల్లో పోటీపడి నామినేషన్లు లించేస్తున్నారు" అని విమర్శించారు. 2021లో వైసీపీ చేసిన అరాచకం కంటే పదింతలు ఎక్కువ అరాచకం స్థానిక సంస్థల ఎన్నికల్లో కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు.

ఎక్కువ మంది పోటీపడితే వేలం పాట

మొదటిపేజీ తరువాయి - కారణాల రీత్యా తమ నామినేషన్లను ఉపసంహరించుకునే వాళ్లు మరికొందరుంటారు. అయితే ఎవర్ని విజయం వరిస్తుందనేది మాత్రం తెలిసేది పోలింగ్?, లెక్కింపు తర్వాతే. కానీ ఒకవేళ ఏకగ్రీవం అయితే మాత్రం ఎలాంటి టెన్షన్ ఉండదు.? కానీ అలాంటివి చాలా అరుదు. కానీ ఆ పంచాయతీలో 43 ఏళ్లుగా ఏకగ్రీవంగా ఎన్నిక జరుగుతుంది. మరీ ఇంతకీ అదెక్కడో తెలుసుకోవాలంటే ఈ కథనం చదవాల్సిందే.ఎక్కువ మంది పోటీపడితే వేలం పాట: బాపట్ల జిల్లా వేటపాలెం మండలంలోని చల్లారెడ్డిపాలెం పంచాయతీ 1983లో ఏర్పాటైంది. ఇందులో కఠారిపాలెం, పొట్టిసుబ్బయ్యపాలెం, కొత్తపాలెం, చల్లారెడ్డిపాలెం గ్రామాలు ఉండగా ప్రధానంగా యాదవులు, మత్స్యకారులు, చేనేతలు ఎక్కువగా జీవిస్తున్నారు. పంచాయతీ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు 43 ఏళ్లుగా స్థానిక ఎన్నికల్లో పోటీ లేకుండా అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నారు. ఎవరికి పదవి ఇవ్వాలనేది గ్రామస్థులే నిర్ణయిస్తారు. ఒకవేళ ఎక్కువ మంది పోటీపడితే వేలం పాట నిర్వహించి, ఎక్కువ పాడుకున్న వారికి పదవి ఇస్తారు. వేలం పాట సమయంలో వచ్చిన డబ్బును అన్ని గ్రామాలు సమానంగా పంచుకుని, అభివృద్ధి పనులకు వినియోగిస్తున్నారు.తాజాగా పంచాయతీ పరిధిలోని పొట్టిసుబ్బయ్యపాలెం, చల్లారెడ్డిపాలెం ఎంపీటీసీ స్థానాలకు ఎక్కువ మంది పోటీకి సిద్ధం కాగా శుక్రవారం వేలంపాట నిర్వహించారు. అయితే ఈ రెండు స్థానాలకు 10 మంది నామినేషన్లు దాఖలు చేశారు. వేలం దక్కించుకున్న అభ్యర్థులు మినహా మిగతా వారు నామినేషన్లు ఉపసంహరించుకునేలా గ్రామ పెద్దలు చర్చలు జరుపుతున్నారు. త్వరలో జరగబోయే పంచాయతీ ఎన్నికల్లోనూ కఠారిపాలేనికి సర్పంచి, కొత్తపాలేనికి ఉపసర్పంచి పదవులు ఇచ్చేలా పెద్దలందరూ కలిసి నిర్ణయించుకున్నట్లు సమాచారం.

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు సమావేశం వాయిదా

మొదటిపేజీ తరువాయి - కేఆర్ఎంబీ, సమావేశాన్ని మంగళవారానికి రీషెడ్యూల్ చేసింది. ఈ మార్పునకు సంబంధించిన సమాచారాన్ని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు అధికారికంగా తెలియజేసింది. తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాలు, నీటి పంపిణీకి సంబంధించిన కీలక అంశాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనున్నారు.

టీజీ-ఐపాస్‌పై సైబర్ దాడి.. నిలిచిపోయిన పారిశ్రామిక సేవలు

మొదటిపేజీ తరువాయి - టు బిజినెస్' (జీ2బీ) ప్లాట్‌ఫారమ్ సర్వర్‌ను హ్యాకర్లు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. డేటాబేస్‌ను ఎన్‌క్రిప్ట్ చేయడంతో పోర్టల్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ ఘటనపై 'తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో' (టీజీసీఎస్‌బీ) కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది.అక్టోబరు 22న రాత్రి 11:36 గంటలకు ఈ సైబర్ దాడి జరిగినట్లు అధికారులు గుర్తించారు. పోర్టల్ అప్లికేషన్ పనిచేయకపోవడంతో టెక్నికల్ బృందం వెంటనే రంగంలోకి దిగింది. క్లౌడ్4సీ అనే సంస్థ సహకారంతో సర్వర్‌ను రీస్టార్ట్ చేసేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. లోతుగా పరిశీలించగా.. ఎస్‌క్యూఎల్ సర్వర్ ఏజెంట్ సర్వీస్ ఆగిపోయినట్లు తేలింది. పునరుద్ధరణ ప్రయత్నాలు విఫలమవడంతో ఇది సాధారణ సాంకేతిక సమస్య కాదని, హ్యాకింగ్ జరిగిందని నిర్ధారణకు వచ్చారు.సర్వర్‌లో మెషిన్ ఐడెంటిఫయర్‌తో కూడిన ఒక రాన్‌సమ్‌నోట్ కనిపించింది. హ్యాకర్లు తమ ఈ-మెయిల్ అడ్రస్‌ను కూడా అందులో ఉంచారు. డేటాను తొలగించకుండా, డేటాబేస్‌ను ఎన్‌క్రిప్ట్ చేసి నిలిపివేయడంతో దీనిని రాన్‌సమ్‌వేర్ దాడిగా భావిస్తున్నారు. ఈ ఘటనపై పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ సంగా సురేశ్ శనివారం తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు స్వీకరించిన టీజీసీఎస్‌బీ అధికారులు, ఐటీ చట్టంలోని సెక్షన్ 43 (కంప్యూటర్ వ్యవస్థలకు నష్టం), సెక్షన్ 66 (సైబర్ నేరాలు) కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ప్రస్తుతం టీజీ-ఐపాస్ సేవలు అందుబాటులో లేవు. హ్యాకర్లు డేటాను కాపీ చేశారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. డేటాబేస్‌ను పూర్తిస్థాయిలో పునరుద్ధరించి, సోమవారం నాటికి సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.ూూ

బంగాళాఖాతంలో వాయుగుండం , వేగంతో కదులుతున్న 'అర్నబ్'

మొదటిపేజీ తరువాయి - భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. బుధవారం బాపట్ల--విశాఖ తీరాల మధ్య తుపాను తీరం దాటే సూచనలు ఉన్నాయని ఆ సమయంలో బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రమాదకరంగా ఉన్న హోర్డింగులను వెంటనే తొలగించాలని ఆదేశించారు. అవసరమైతే తీరప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని, సహాయక చర్యల కోసం ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని, బీచ్‌లలోకి పర్యాటకులను అనుమతించవద్దని సూచించారు. రైతులు, ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని, వ్యాప్తి చేయవద్దని తెలిపారు.12 జిల్లాలపై ప్రభావం: అర్నబ్ తీవ్ర తుపాను



కారణంగా 12 జిల్లాల్లో అత్యంత భారీవర్షాలు కురవనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇది ఈ నెల 28 నాటికి తీవ్ర ప్రభావం చూపనున్నట్లు వెల్లడించారు. మరోవైపు తుపాను ప్రభావంపై ఏపీఈపీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావంతో ఈ నెల 27, 28 తేదీల్లో విశాఖ, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, బాపట్ల, గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా, పార్వతీపురం మన్యం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో అతి భారీ వర్షాలు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురవనున్నాయి. ఈ నెల 29 నాటికి తుపాను తీవ్రత కాస్త తగ్గనుంది. ఆ రోజు ఏలూరు, పశ్చిమగోదావరి, అల్లూరి, విశాఖ, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.మరోవైపు అత్యవసర పరిస్థితులనైనా సమర్థంగా ఎదుర్కొనేందుకు అప్రమత్తంగా ఉండాలని ఏపీఈపీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ అధికారులను ఆదేశించారు. తుపాను పరిస్థితులపై టెలికాన్ఫరెన్స్ ద్వారా 12 జిల్లాల సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

నమో ఘాట్‌లో భారత వాయుసేన ఎయిర్ షో

మొదటిపేజీ తరువాయి - చేపట్టిన విన్యాసాలను మోదీ వీక్షించారు.గంగానది తీరాన భారత యుద్ధ విమానాలు చేసిన విన్యాసాలు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. సుఖోయ్, తేజస్ యుద్ధవిమానాలు సహా పలు హెలికాప్టర్లు తమ సత్తా చాటాయి. మూడు కిరణ్ విమానాలు వీ ఆకారంలో త్రివర్ణ పతాక రంగులను గగనతలంలో వెదజల్లుతూ దూసుకెళ్లగా, వీ×-17 హెలికాప్టర్లు ఓంకార్ ఆకృతిలో కనువిందు చేశాయి. సూర్యకిరణ్ ఏరోబాటిక్ బృందం, సారంగ్ హెలికాప్టర్ల బృందం చేసిన సాహసోపేత విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఆపరేషన్ సిందూర్‌లో కీలక పాత్ర పోషించిన రఫేల్ యుద్ధవిమానాలు కూడా విన్యాసాల్లో పాల్గొన్నాయి. ఇంకా ఈ ప్రదర్శనలో తేజస్, లైట్ కాంబాట్ హెలికాప్టర్ 'ప్రచండ్', -76, -78, -295, -32 వంటి విమానాలతో పాటు, -30 అత్యాధునిక యుద్ధ విమానాలు ప్రదర్శితమయ్యాయి.అంతకుముందు ప్రధాని మోదీ వారణాసిలో రోడ్ షో నిర్వహించారు. వేలాది మంది స్థానికులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు బీజేపీ జెండాలు, జాతీయ త్రివర్ణ పతాకం, పూలు, సాంప్రదాయ డప్పులతో ఆయనకు స్వాగతం పలికారు. ప్రధానమంత్రి తన వాహనం నుంచి జనసమూహానికి అభివాదం చేయగా, ప్రజలు "హర్ హర్ మహాదేవ్", "జై శ్రీరామ్" అంటూ నినాదాలు చేశారు. ప్రధానమంత్రి మోదీ వారణాసి పోలీస్ లైన్‌కు చేరుకుని, అక్కడి నుంచి రోడ్డు మార్గంలో నమో ఘాట్‌కు వెళ్లారు. ఈ క్రమంలో మార్గం పొడవునా ఎనిమిది స్వాగత కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి కేంద్రం వద్ద మహిళలు, ఆ తర్వాత ఇతర బృందాలు ఆయనకు స్వాగతం పలికారు. పోలీస్ లైన్స్ ప్రధాన గేటు, పోలీస్ లైన్స్ క్రాసింగ్, ఖజూరి-మఖ్మూల్ ఆలం రోడ్డులోని యెస్ బ్యాంక్, హుకుల్‌గంజ్ తిరుమూహాని, చౌకాఘాట్ కలప మార్కెట్, సిటీ రైల్వే స్టేషన్, గోల్ గడ్డా క్రాసింగ్, రైల్వే అండర్‌పాస్, నమో ఘాట్ సమీపంలోని సీఎన్‌జీ స్టేషన్ వద్ద, అనేక చోట్ల టెంట్లు ఏర్పాటు చేసి ఈ పాయింట్లను నెలకొల్పారు.అటు ఉత్తర్‌ప్రదేశ్ వారణాసిలో ప్రముఖ వస్త్ర తయారీ సంస్థ అరవింద్ లిమిటెడ్ నెలకొల్పిన నూతన వస్త్ర పరిశ్రమను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర్‌ప్రదేశ్ గవర్నర్ ఆనందిబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు. ప్రారంభోత్సవం అనంతరం పరిశ్రమలో మహిళా కార్మికులతో ప్రధాని ముచ్చటించారు. అత్యాధునిక సాంకేతికతతో ఏర్పాటు చేసిన, ఈ నూతన పరిశ్రమ ద్వారా స్థానికంగా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించనున్నాయని అధికారులు తెలిపారు. ముఖ్యంగా మహిళలకు ఉపాధి కల్పించడంతో పాటు ఈ ప్రాంత ఆర్థిక ప్రగతికి ఇది ఎంతో దోహదం చేస్తుందని వెల్లడించారు. వారణాసిలో తయారైన దుస్తులను అరవింద్ సంస్థ అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేయనుందని వివరించారు. అంతకుముందు ప్రధాని మోదీ ఆదివారం ఉదయం వారణాసిలోని లాల్ బహదూర్ శాస్త్రి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుని, అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా మిర్జామురాద్‌కు వెళ్లారు.

సామాన్యుల కృషికి వందనం చేయడమే 'మన్ కీ బాత్'

మొదటిపేజీ తరువాయి - 139వ 'మన్ కీ బాత్' ఎపిసోడ్‌లో మాట్లాడుతూ, ఈ ప్రయాణంలో తనకు తోడుగా నిలిచి, స్ఫూర్తినిచ్చిన శ్రోతలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు."పన్నెండేళ్ల క్రితం, విజయదశమి పర్వదినాన మనం 'మన్ కీ బాత్' ప్రారంభించాం. అప్పటి నుంచి మన ప్రయాణం నిరంతరాయంగా కొనసాగుతోంది. ఈ ప్రయాణంలో మీరంతా సహ ప్రయాణికులుగా, స్ఫూర్తిదాతలుగా ఉన్నారు. శతాబ్దాలుగా మన దేశంలో తీర్థయాత్రల సంప్రదాయం ఉంది. దేశ ప్రజల కృషిని దగ్గర నుంచి అర్థం చేసుకోవడానికి, వారి సేవలకు వందనం చేయడానికి 'మన్ కీ బాత్' నాకు ఒక తీర్థయాత్ర కన్నా తక్కువేమీ కాదు. సమాజం కోసం, దేశం కోసం జీవించే వ్యక్తులు స్వయంగా పుణ్యక్షేత్రాల వంటివారు " అని ప్రధాని పేర్కొన్నారు.దేశంలోని సామాన్య ప్రజల కృషినీ, ధైర్యాన్ని, అంకితభావాన్ని, సేవా స్ఫూర్తిని చాటి చెప్పేందుకు 'మన్ కీ బాత్' ఒక అద్భుతమైన అవకాశమని ప్రధాని వివరించారు. ఈ 12 ఏళ్లలో, సమాజం దృష్టికి రాని ఎందరో మహానుభావుల అసాధారణమైన పనులను ఈ కార్యక్రమం ద్వారా దేశం ముందుంచామని గుర్తుచేశారు. "ఈ కార్యక్రమం ద్వారా నేను ఒకరకంగా మన దేశ ప్రజల శక్తికి నివాళులు అర్పిస్తున్నాను. దేశంలోని ప్రతి కుటుంబంతోనూ అనుబంధం పెంచుకునే అవకాశం నాకు లభించింది" అని తెలిపారు.చాలా మంది ప్రజలు తనకు సందేశాలు పంపుతూ.. 'మన్ కీ బాత్' వింటున్నప్పుడు, తమ మధ్యలో ఒక కుటుంబ సభ్యుడిగా కూర్చుని మాట్లాడుతున్నట్లు అనిపిస్తుందని చెబుతుంటారని మోదీ ఆనందం వ్యక్తం చేశారు. "శ్రోతలైన మీ అందరి ఆత్మీయత, అనురాగం నాకు నిజంగా అమూల్యమైన ఆస్తి" అని ప్రధాని భావోద్వేగంగా అన్నారు. తొలి 'మన్ కీ బాత్' కార్యక్రమం 2014 అక్టోబర్ 3న విజయదశమి రోజున ఆకాశవాణి, దూరదర్శన్ నెట్‌వర్క్‌లలో ప్రసారమైన విషయం తెలిసిందే.

కేంద్ర నిధులపై తెలంగాణ సర్కార్ ఫోకస్

మొదటిపేజీ తరువాయి - తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. నిధుల విడుదలలో జాప్యాన్ని నివారించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఉన్నతాధికారులతో ఆయన ఉన్నత



స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును, నిధుల వినియోగాన్ని సీఎస్ సమీక్షించారు. లభ్యతలో ఉన్న నిధులను పూర్తిస్థాయిలో వాడుకోవడంపై అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నిధుల విడుదలకు అవసరమైన పరిపాలనాపరమైన ప్రక్రియలను ఏమాత్రం ఆలస్యం చేయకుండా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.కేంద్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శులతో నిరంతరం సమన్వయం సాధించడం ద్వారా నిధుల విడుదలలో ఎదురయ్యే అడ్డంకులను తొలగించుకోవాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. అవసరమైతే ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులతో తానే స్వయంగా చర్చిస్తానని, సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు.రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతం చేసేందుకు కేంద్ర పథకాల ద్వారా గరిష్ట ప్రయోజనాలను పొందడమే లక్ష్యంగా ఈ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీనియర్ అధికారులు మహేశ్ దత్ ఎక్కా, దాన కిశోర్, రాహుల్ బొజ్జా, సందీప్ కుమార్ సుల్తానియా, యోగితా రాణా తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాదాన్ని రాజకీయ సాధనంగా ఉపయోగించడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు

మొదటిపేజీ తరువాయి -

జైశంకర్ అన్నారు. కొన్ని దేశాలు ఉగ్రవాదం పట్ల కఠినంగా వ్యవహరించకపోవడం వల్లే ఈ ముప్పు ఇంకా కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గత అనుభవాలు ఎన్నో గుణపాఠాలు నేర్పుతున్నా, కొన్ని దేశాలు ఇప్పటికీ రాజకీయ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నాయని పాకిస్థాన్‌ను పరోక్షంగా విమర్శించారు. దిల్లీలో జరిగిన చిన్మయ మిషన్ 75వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆయన ఎక్కడో ఒక చోట జరిగే యుద్ధం, ప్రపంచమంతటా ఉన్న శాంతికి ముప్పుగా పరిణమిస్తుందని హెచ్చరించారు."ఉగ్రవాదం శాంతికి మరో ప్రాణాంతక ముప్పు. దానిని రాజకీయ సాధనంగా ఉపయోగించడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. దానిని ఎన్నటికీ సమర్థించలేం. ఎన్నడూ హేతుబద్ధం చేయలేం. అయినప్పటికీ, అన్ని దేశాలు ఏమాత్రం సహనాన్ని ప్రదర్శించకపోవడం వల్ల ఇది కొనసాగుతూనే ఉంది. చరిత్ర ఎన్నో పాఠాలు నేర్పినప్పటికీ, కొన్ని దేశాలు ఇప్పటికీ రాజకీయ లెక్కలకే ప్రాధాన్యతనిస్తున్నాయి.ఉక్రెయిన్, పశ్చిమాసియాలో ప్రస్తుతం జరుగుతున్న ఘర్షణలను ప్రస్తావించిన జైశంకర్? దౌత్యం, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. సంక్షోభాల సమయంలో ఐక్యరాజ్యసమితి కేవలం ప్రేక్షకపాత్ర వహించకూడదని, నాయకత్వం వహించి పరిష్కార మార్గాలకు బాటలు వేయలాని జైశంకర్ అన్నారు. ప్రస్తుతం లోపభూయిష్టమైన ప్రపంచంలో జీవిస్తున్నామని, అయితే దాన్ని మరింత మెరుగుపరిచేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కడ యుద్ధం జరిగినా దాని ప్రభావం ఆ ప్రాంతానికే పరిమితం కాదని జైశంకర్ స్పష్టం చేశారు. ఒక చోట జరిగే సంఘర్షణ ప్రపంచవ్యాప్తంగా శాంతికి ముప్పుగా మారుతుందని పేర్కొన్నారు. అందువల్ల అన్ని దేశాలు శాంతిని కాపాడేందుకు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉగ్రవాదం, యుద్ధాలు ప్రపంచ దేశాల భద్రతతో పాటు అభివృద్ధిపైనా ప్రభావం చూపుతాయని ఆయన వ్యాఖ్యానించారు. చరిత్ర నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలను కొన్ని దేశాలు విస్మరిస్తున్నాయని జైశంకర్ అన్నారు. ఉగ్రవాదం విషయంలో రాజకీయ ప్రయోజనాలను పక్కనపెట్టి, అన్ని దేశాలు ఒకే విధమైన కఠిన వైఖరిని అవలంబించాలని సూచించారు.ఉక్రెయిన్, పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఘర్షణలను ప్రస్తావిస్తూ, సమస్యలను పరిష్కరించుకోవడానికి దౌత్యం, చర్చలే మార్గమని జైశంకర్ అన్నారు. యుద్ధాల వల్ల ఏర్పడే సంక్షోభాలను మరింత తీవ్రతరం చేయకుండా, చర్చల ద్వారా పరిష్కారాలను కనుగొనాలని సూచించారు. భారత్ మొదటి నుంచి ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తోందని పేర్కొన్నారు. చర్చలు, దౌత్యానికి ప్రాధాన్యం ఇవ్వాలనే భారత వైఖరి ప్రపంచ దేశాల ఆకాంక్షలను ప్రతిబింబిస్తోందని అన్నారు. ప్రపంచంలో ప్రస్తుతం అనేక సమస్యలు ఉన్నప్పటికీ, పరిస్థితులను మెరుగుపరిచేందుకు దేశాలు నిరంతరం కృషి చేయాలని జైశంకర్ అభిప్రాయపడ్డారు. యుద్ధాలు, హింసకు బదులుగా శాంతి, సహకారం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రపంచ దేశాల మధ్య పరస్పర అవగాహన పెరిగినప్పుడే సంక్షోభాలకు పరిష్కారాలు కనుగొనడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ప్రపంచంలో అభివృద్ధి, శ్రేయస్సు ఒకవైపు, సంఘర్షణ, హింస మరోవైపు ఉంటాయని జైశంకర్ అన్నారు. ఈ రెండింటినీ విడివిడిగా చూడలేమని పేర్కొన్నారు. ప్రపంచీకరణ, సంక్లిష్టమైన సరఫరా గొలుసులు, ప

భార్గవ్ దేశ్‌పాండేపై ఖలీద్ ఘాటు విమర్శలు

"ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి నీకు లేదు" అంటూ తీవ్ర వ్యాఖ్యలు

2023 నాటి రాజకీయ పరిణామాలను ప్రస్తావిస్తూ ఆరోపణలు.. ఇచ్చోడలో రాజకీయ వేడి



ఆదిలాబాద్ అక్టోబర్ 25 (తొలివార్త): ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఖలీద్ (జంటి) నిర్వహించిన ప్రెస్‌మీట్ రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. భార్గవ్ దేశ్‌పాండేను లక్ష్యంగా చేసుకుని ఖలీద్ చేసిన ఘాటు వ్యాఖ్యలు స్థానిక రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారాయి.

సస్పెన్షన్ అంశంపై సంచలన వ్యాఖ్యలు

2023లో జరిగిన రాజకీయ పరిణామాలను ప్రస్తావించిన ఖలీద్.. భార్గవ్ దేశ్‌పాండేను ఉద్దేశించి "నిన్ను సస్పెండ్ చేసినప్పుడు నువ్వు అమ్ముడుపోయావు" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసినట్లు పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి భార్గవ్ దేశ్‌పాండేకు లేదని ఖలీద్ వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రిపై విమర్శలు చేసే ముందు గత రాజకీయ పరిణామాలను గుర్తుంచుకోవాలని ఆయన హితవు పలికారు.

ప్రెస్‌మీట్‌తో రాజకీయ దుమారం!

ఇచ్చోడలో జరిగిన ఈ ప్రెస్‌మీట్‌లో ఖలీద్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ చర్చకు తెరలేపాయి. భార్గవ్ దేశ్‌పాండేపై నేరుగా విమర్శలు గుప్పిస్తూ ఖలీద్ చేసిన వ్యాఖ్యలు స్థానికంగా ఆసక్తిని రేకెత్తించాయి. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు, స్థానిక రాజకీయ వర్గాల్లో ఈ వ్యవహారంపై చర్చ సాగుతోంది.భార్గవ్ దేశ్‌పాండే నుంచి స్పందన రావాల్సి ఉంది. ఈ ఆరోపణలపై ఆయన వివరణ వెలువడితే రాజకీయ వివాదంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

ఘనంగా ఆత్మీయ వీడ్కోలు

ఐటీసీ ప్రస్థానంలో చెరగని ముద్ర..

హేమంత్ ని అండ్ సువర్ణ ను సన్మానించిన

ఐటీసీ ఎంప్లాయిస్ బదిలీలు అండ్ క్యాజువల్



భద్రాద్రి జిల్లా బూర్గంపాడు అక్టోబర్ 25 (తొలివార్త): బూర్గంపాడు మండలంలోని సారపాక పుష్కర వనం నందు ఆదివారం నాడు ఐటిసి ఎస్ ఆర్ పి ఎలక్ట్రికల్ మేనేజర్ గా పనిచేస్తున్న హేమంత్ ని సువర్ణ ను ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. ఐటీసీ ఎస్ ఆర్ పి ఎలక్ట్రికల్ మేనేజర్స్ ఎంప్లాయిస్ బదిలీలు జై ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ వర్కర్స్ సాల్వాతో సన్మానించి పూల గుచ్చాని ఇచ్చి ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఎంప్లాయిస్ బదిలీలు అండ్ క్యాజువల్ మాట్లాడుతూ వారు ఐటిసి కి ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. మీరెళ్ళే ఇండస్ట్రీలో మరెన్నో పదోన్నతులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ పి ఎలక్ట్రికల్ మేనేజర్స్, ఎంప్లాయిస్, బదిలీలు, ఎస్ ఆర్ పి జై ఇంజనీరింగ్ సర్వీస్ వర్కర్స్. మేనేజర్ శ్యాంప్రసాద్, రోహిత్, ప్రవీణ్ , పిల్లి రవి వర్మ, కేసర్, శంకర్ రెడ్డి, అనిల్, కొండలరావు, చందు, రజాక్, సంతోష్ ,రామచంద్రయ్య, ఇలియాస్, రసూల్, జీవీ రెడ్డి, టాపిక్, వీవీఎస్, రమేష్, బ్రహ్మం, షబ్బీర్, జై ఇంజనీరింగ్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ మేనేజర్ హేమంత్ కి

సువర్ణ, లకు ఘనంగా సన్మానించి

ఆత్మీయ వీడుకోలు తెలిపిన ఐటీసీ కార్మికులు



భద్రాద్రి జిల్లా అక్టోబర్ 25 (తొలివార్త): బూర్గంపాడు మండలంలోని,సారపాక పుష్కర వనం నందు ఆదివారం నాడు ఐటిసి ఎస్ ఆర్ పి ఎలక్ట్రికల్ మేనేజర్ గా పనిచేస్తున్న హేమంత్ కి సువర్ణ, లకి ఆత్మీయ వీడ్కోలు సభ,నిర్వహించారు ఐటీసీ ఎస్ ఆర్ పి ఎలక్ట్రికల్ మేనేజర్స్ ఎంప్లాయిస్ బదిలీలు,ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ వర్కర్స్ సాల్వాతో సన్మానించారు పూల గుచ్చాని ఇచ్చి ఘనంగా వీడ్కోలు పలికారు ఈ సందర్భంగా ఎంప్లాయిస్ బదిలీలు అండ్ క్యాజువల్ మాట్లాడుతూ వారు ఐటిసికి ఎన్నో సేవలు అందించారని కొనిఆడారు మీరెళ్ళే ఇండస్ట్రీలో మరెన్నో పదోన్నతులు పొందాలని మనస్ఫూర్తిగా,కోరుకుంటున్నాము అని అన్నారు ఈ కార్యక్రమంలో, ఎస్ ఆర్ పి ఎలక్ట్రికల్ మేనేజర్స్, ఎంప్లాయిస్, బదిలీలు, ఎస్ ఆర్ పి జై ఇంజనీరింగ్ సర్వీస్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా కండక్టర్ కి తీవ్ర గాయాలు ఆస్పత్రికి తరలింపు

భద్రాద్రి జిల్లా అక్టోబర్ 25 (తొలివార్త): ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు మణుగూరు డిపో నుంచి భద్రాచలం వైపు వెళుతుండగా మార్గమధ్యలో,అశ్వాపురం మండలంలోని మిట్టగూడెం బస్ స్టాప్ సెంటర్, వద్ద బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికురాలు,కు, బస్సు కండక్టర్ కి మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. ప్రయాణికురాలు వాళ్ళ బాబుకి ఆఫ్ టికెట్ కోసం 100.రూ, కండక్టర్ కి చెల్లించింది, చిల్లర లేదు చిల్లర ఇవ్వాలని అడిగిన బస్ కండక్టర్... వారి ఇరువురి మధ్యన వాదన జరగడంతో బస్సు నుండి కండక్టర్ ని బయటికి తోచేసిన ప్రయాణికురాలు, బస్సు కదలడంతో, బస్ ఫుట్ బోర్డు పైనుంచి కిందపడిన మహిళా కండక్టర్, బస్సు చక్రాలకు,వెనక భాగంలో పడటంతో ఆమె కాళ్ళ మీద కెళ్ళి బస్సు చక్రాలు పైకి ఎక్కడముతో, కాలుకి తీవ్ర గాయం అయింది. సమీపంలో ఉన్న స్థానికులు తక్షణమే స్పందించి 108 అంబులెన్స్ కి సమాచారం అందించారు, ప్రమాదం జరిగిన,ఘటన, ప్రాంతం నుండి ఆమెను భద్రాచలం ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఉన్న వైద్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు తరలించారు.

జడ్పీహెచ్ఎస్ తనికెళ్ళ పాఠశాలకు బోరు వితరణ

తుళ్లూరి చిన్నసత్యం జ్ఞాపకార్థం.



కొనిజర్ల అక్టోబర్ 25 (తొలివార్త): తుళ్లూరి చిన్న సత్యం జ్ఞాపకార్థం జడ్పీహెచ్ఎస్ తనికెళ్ళ పాఠశాలకు వారి కుమారుడు రమేష్ బోరు వితరణ చేశారు. పాఠశాల విద్యార్థుల కోసం నీటి సమస్యను గుర్తించి వారి తండ్రి జ్ఞాపకార్థం ఒక లక్ష రూపాయల ఖర్చుపెట్టి కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి తనికెళ్ల పూర్వ విద్యార్థుల ప్రధాన కార్యదర్శి లేడిపోయిన గోపాలరావు, 9వ వార్డు సభ్యులు బెజవాడ రాంబాబు విశ్రాంతి ఉపాధ్యాయులు ఏ పుల్లారి మేకల నరసింహారావు కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు వేయించిన బోరులో పుష్కలంగా నీరు పడ్డాయి దీనికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్రహం సంతోషాన్ని వ్యక్తపరిచారు. పాఠశాల విద్యార్థుల అవసరాల నిమిత్తం పాఠశాలకి ఇంతటి మంచి కార్యక్రమాలు నిర్వహించిన తుళ్లూరు రమేష్ కి అభినందనలు తెలియజేశారు.

శబరి స్మృతి యాత్రలో ఆదివాసీ భక్తులకు ప్రసాదం బహుమతులు అందించాలి

ఆదివాసీ సమితి బి ఏ ఎస్ నాయకులు ఆధ్వర్యంలో వినతి

భద్రాద్రి జిల్లా అక్టోబర్ 25 (తొలివార్త): భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల అనగా అక్టోబర్ 26న నిర్వహించనున్న శబరి స్మృతి యాత్ర -- 2026 సందర్భంగా ఆదివాసీ భక్తులకు తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ భద్రాచలం ఆదివాసీ సమితి బి ఏ ఎస్ నాయకులు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి దామోదరరావుకి, సహాయ కార్యనిర్వహణాధికారి రామకృష్ణ రావు,కి వినతిపత్రం సమర్పించింది.రామభక్తురాలైన శబరి భక్తిని స్మరించుకుంటూ నిర్వహించే ఈ యాత్ర ఆదివాసీల భక్తి విశ్వాసాలకు, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని సమితి పేర్కొంది. ఏజెన్సీ ప్రాంతాల ఆదివాసీలు తమ సంప్రదాయ దుస్తులు ధరించి, అడవుల నుంచి సేకరించిన వివిధ రకాల పుష్పాలు, ఫలాలను స్వామివారికి సమర్పించడం ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న ఆనవాయితీ అని గుర్తుచేసింది.ఈ నేపథ్యంలో దేవస్థానం అధికారులు క్రింది



అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని బి ఏ ఎస్ నాయకులు కోరారు.ప్రసాదం, బహుమతుల పంపిణీ: యాత్రలో పాల్గొనే ఆదివాసీ భక్తులందరికీ ప్రసాదంతో పాటు జ్ఞాపికలు లేదా బహుమతులు అందించాలివస్త్రాల పంపిణీ: ఆదివాసీ మహిళలకు జాకెట్ పీసులు పురుషులకు దేవస్థానం తరఫున తువ్వాళ్లు అందించాలి.ఆదివాసీ కుటుంబాలకు సన్మానం: తెగల ప్రాతినిధ్యాన్ని పరిగణనలోకి తీసుకొని మొత్తం 30 కుటుంబాలను సన్మానించాలి. ఇందులో 20 కోయ కుటుంబాలు5 కొండరెడ్డి కుటుంబాలు5 నాయకపోడు కుటుంబాలు ఉండేలా చర్యలు తీసుకోవాలి.శబరి స్మృతి యాత్ర ఆదివాసీల సంప్రదాయాలను గౌరవిస్తూ, వారిని స్వామివారి ఆరాధనలో మరింత భాగస్వాములను చేసే కార్యక్రమమని సమితి పేర్కొంది. ఆదివాసీ భక్తుల ఆత్మగౌరవం, సంప్రదాయాల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ తమ వినతులను సానుకూలంగా పరిశీలించి, అవసరమైన ఏర్పాట్లు చేయాలని దేవస్థానం అధికారులను కోరింది.అలానే భద్రాచలం పట్టణంలో ఉన్న ఆదివాసీలు కుటుంబాలతోలి సహా హాజరై శబరి స్మృతి యాత్ర ఉత్సవంను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పాయం రవివర్మ, తెల్లం రమణయ్య, కొండ్రు వీరస్వామి, వీసాల కృష్ణయ్య, కుంజా సంతోష్, చిచ్చుడి సత్యనారాయణ మూర్తి, కొండ్రు సుధారాణి, కణితి రాధ తదితరులు పాల్గొన్నారు.

డి.ఎస్.పి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో

రాజుపేట కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్, తనిఖీలు

భద్రాచలం అక్టోబర్ 25 (తొలివార్త): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజుపేట కాలనీలో ఆదివారం తెల్లవారుజామున కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని 42 ద్విచక్ర వాహనాలు, 8 ఆటోలు, నంబర్ ప్లేట్లు లేని 8 వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి మొత్తం 150 కేసులు నమోదు చేసి రూ.36,390 జరిమానా విధించారు.కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమంలో భాగంగా డీఎస్పీ అరుణ్ కుమార్ కాలనీవాసులతో మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం, విక్రయం, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గంజాయి సేవించే వారిని గుర్తించి డీ-అడిక్షన్ కేంద్రాలకు తరలించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. కాలనీలలో నేరాల నియంత్రణ, ప్రజల



భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అటువంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీలు, బ్యాంకు వివరాలు, యూపీఐ పిన్‌లను ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని,తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి సమాచారాన్ని పోలీసులకు



అందించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని కాలనీవాసులకు విజ్ఞప్తి చేశారు.ప్రజల భద్రత, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజు, వెంకటప్పయ్య, పోలీసు అధికారులు, పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ బృందం, తదితరులు పాల్గొన్నారు

ప్రశ్నించే గొంతుకను ఎదుర్కోలేక అక్రమ అరెస్టులు

ప్రభుత్వ వైఫల్యాలను వెలుగులోకి తెచ్చిన జర్నలిస్టు శంకర్ గౌడ్ అరెస్టు

రాత్రివేళ అదుపులోకి తీసుకుని 14 రోజుల న్యాయ రిమాండ్‌కు తరలింపు

అరెస్టును తీవ్రంగా ఖండించిన టీజేజేఏసీ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రవినాథ్

శంకర్ గౌడ్‌ను వెంటనే విడుదల చేసి, మీడియా స్వేచ్ఛను కాపాడాలని డిమాండ్

భద్రాద్రి జిల్లా బూర్గంపాడు అక్టోబర్ 25 (తొలివార్త): ప్రజల పక్షాన నిలబడి సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చే జర్నలిస్టుల గొంతుకను అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం.న్యూస్ లైన్ తెలంగాణ ఛానల్, పత్రిక ఎండీ జర్నలిస్టు శంకర్ గౌడ్‌ను రాత్రివేళ అదుపులోకి తీసుకుని 14 రోజుల న్యాయ రిమాండ్‌కు పంపిన ఘటనను తెలంగాణ జర్నలిస్టు జాయింట్ యాక్షన్ కమిటీ (టీజేజేఏసీ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బానోతు రవినాథ్ తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ, ప్రజా సమస్యలను ప్రజల ముందుకు తీసుకెళ్లే జర్నలిస్టుపై ఇలాంటి చర్యలు తీసుకోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. శంకర్ గౌడ్‌ను వెంటనే విడుదల చేయాలని, ఆయనకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ప్రజా సమస్యలను ప్రశ్నిస్తే ఇదేనా సమాధానం:

ప్రజలకు ఇచ్చిన హామీలు, ప్రభుత్వ విధానాలు, పాలనలోని లోపాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వార్తల రూపంలో వెలుగులోకి తీసుకురావడం మీడియా బాధ్యత. ఈ క్రమంలో ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తూ, ప్రజా సమస్యలపై కథనాలు ప్రచురించిన జర్నలిస్టు శంకర్ గౌడ్ అరెస్టు చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రజాస్వామ్యంలో మీడియాకు ఉన్న హక్కు అని రవినాథ్ పేర్కొన్నారు. విమర్శలకు సమాధానం చెప్పాల్సిన పాలకులు, జర్నలిస్టులు స్వేచ్ఛగా విధులు నిర్వహించే వాతావరణాన్ని కల్పించాలని కోరారు.

రుణమాఫీ నుంచి మెడికవర్ వ్యవహారం వరకు.. ప్రజా సమస్యలపై కథనాలు:

రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ జరిగిందన్న ప్రభుత్వ



వాదనపై శంకర్ గౌడ్ తన బృందంతో కలిసి రామిరెడ్డిపాలెంలో రైతులతో ముఖాముఖి నిర్వహించి రుణమాఫీ పరిస్థితిని వెలుగులోకి తీసుకొచ్చిన అంశం గతంలో చర్చకు వచ్చింది. ఆ సమయంలో శంకర్ బృందంపై దాడి జరిగిన ఘటనను కూడా ప్రస్తావించారు. తాజాగా మెడికవర్ ఆసుపత్రిలో వరుస మరణాలు, వైద్య సేవలకు సంబంధించిన అంశాలపై న్యూస్ లైన్ తెలంగాణ కథనాలు ప్రచురించింది. ఈ పరిణామాల నేపథ్యంలో శంకర్ గౌడ్ అరెస్టు జరగడం పలు ప్రశ్నలకు తావిస్తోందని రవినాథ్ పేర్కొన్నారు. ఆసుపత్రి వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని, జర్నలిస్టు అరెస్టుకు దారితీసిన కారణాలను ప్రభుత్వం స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు.

రాత్రివేళ అరెస్టు.. 14 రోజుల రిమాండ్‌పై ఆందోళన:

జర్నలిస్టు శంకర్ గౌడ్‌ను అదుపులోకి తీసుకుని 14 రోజుల న్యాయ రిమాండ్‌కు పంపిన ఘటనను రవినాథ్ తీవ్రంగా ఖండించారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకొస్తూ, ప్రభుత్వ విధానాల్లోని లోపాలను ప్రశ్నించే జర్నలిస్టులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడటం ఏమాత్రం సమంజసం కాదని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకలను అణచివేయడం కాకుండా, విమర్శలకు సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. వార్తలపై అభ్యంతరాలు ఉంటే చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలే తప్ప, జర్నలిస్టులను నిర్బంధించడం ద్వారా భయాందోళనలకు గురిచేయడం సరికాదన్నారు. జర్నలిస్టులు స్వేచ్ఛగా తమ వృత్తిపరమైన బాధ్యతలను నిర్వర్తించేలా చూడాలని, శంకర్ గౌడ్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

జర్నలిస్టు శంకర్ గౌడ్‌ను వెంటనే విడుదల చేయాలి:

ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకలను నిర్బంధాలతో అణచివేయలేరని, ప్రజల పక్షాన నిలబడి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడమే జర్నలిస్టుల ప్రధాన బాధ్యతని రవినాథ్ స్పష్టం చేశారు. జర్నలిస్టు శంకర్ గౌడ్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆయనను వెంటనే విడుదల చేయడంతో పాటు మీడియా స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై నిర్భయంగా వార్తలు రాసే జర్నలిస్టులకు అండగా నిలుస్తామని, శంకర్ గౌడ్‌కు న్యాయం జరిగే వరకు జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని తెలిపారు.

బోడుప్పల్లో అంబేద్కర్ జ్ఞానమాల చారిత్రక ఘట్టం

విజయవంతంగా 401వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల

నత్తి మైసయ్యను ఘనంగా సన్మానించిన అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు.



మేడిపల్లి, అక్టోబర్ 25 (తొలివార్త): మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 401వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జననాట్యమండలి మాజీ నాయకులు, ప్రజా కవి సంజీవ, రాజనర్సింహ, ప్రొఫెసర్ ప్రేమ్ కుమార్, మాజీ కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్, బిజెపి నాయకులు గోనే శ్రీనివాస్, బంగారు మైసమ్మ ఆలయ చైర్మన్ బొబ్బల లక్ష్మారెడ్డి, భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య, బుడిగ జంగాల రాష్ట్ర ఉపాధ్యక్షుడు తూర్పాటి యాదయ్య, రాష్ట్ర వెంకట్రావు తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించి నివాళులర్పించారు.అనంతరం ముఖ్య అతిథులను నత్తి మైసయ్య ఘనంగా సన్మానించి అంబేద్కర్ చిత్రపటాన్ని, భారత రాజ్యాంగ పుస్తకాన్ని బహుకరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో సుదీర్ఘమైన నిరాహార దీక్ష కార్యక్రమాలను నిర్వహించి బోడుప్పల్ పేరును రాష్ట్రవ్యాప్తంగా వినిపించేలా చేసిన ఉద్యమ నాయకుడు నత్తి మైసయ్య అదే సంకల్పంతో అంబేద్కర్ ఆశయాలను, ఆకాంక్షలను ప్రజలలోకి తీసుకెళ్లేందుకు నడుం బిగించి ప్రతి ఆదివారం నిర్విరామంగా 401 వ ఆదివారాలుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పిస్తూ ఎంతోమంది యువకులు, రాజకీయ నాయకులను చైతన్యపరుస్తున్నారని, సుమారు 7 సంవత్సరాల 6 నెలలుగా అంబేద్కర్ కు జ్ఞానమాల సమర్పించడం ఇది ఒక చారిత్రాత్మకమైన ఘట్టం అని, ఇది స్ఫూర్తితో దేశవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతున్నయని కొనియాడుతూ నత్తి మైసయ్యను అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులను అభినందించారు.

మణుగూరు100 పడకల ఏరియా

ప్రభుత్వ ఆసుపత్రిలో త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బంది

అల్లాడిపోతున్న ఆసుపత్రి రోగులు బాధితులు



భద్రాద్రి జిల్లా అక్టోబర్ 25 (తొలివార్త): మణుగూరు పట్టణ కేంద్రంలో వంద పడకల ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో తాగునీరు లేక రోగులు, వారి సహాయకులు తీవ్ర ఇబ్బందులు, పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఐదు గంటలుగా ఆసుపత్రిలో కనీసం తాగడానికి కూడా నీళ్లు అందుబాటులో లేకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నామని రోగుల బంధువులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ ఏరియా వంద పడకల,ఆసుపత్రి వార్డులలో నీరు లేకపోవడంతో బయటకు వెళ్లి వాటర్ బాటిళ్లు కొనుగోలు చేయాల్సి వస్తోందని, రాత్రి వేళల్లో బయట షాపులు మూసివేయడంతో రూ.50 రూ. చెల్లించి నీళ్ల సీసాలు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, హాస్పిటల్ కి వచ్చిన,రోగుబాధితులు ఆరోపిస్తున్నారు. పేదరికంలో ఉండి ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వస్తే, కనీస వసతి అయిన తాగునీరు కూడా కల్పించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయమై ఆసుపత్రి సిబ్బందికి తెలిసినప్పటికీ అధికారులు స్పందించడం లేదని,ఇప్పటికైనా, సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ఆసుపత్రిలో నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. వైద్య సిబ్బంది కూడా స్పందించడం లేదని ఆసుపత్రికి వచ్చినటువంటి రోగులు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బిఆర్ఎస్ పార్టీ నాయకులు నోరును అదుపులో పెట్టుకోండి

ఆరోపణలతో అభివృద్ధిని అడ్డుకోలేరు

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు ఆగ్రహం

భద్రాద్రి జిల్లా అక్టోబర్ 25 (తొలివార్త):అశ్వాపురం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఓరుగంటి భవన్, లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు మాట్లాడుతూ,అమరేందర్..... నోరును.... అదుపులో పెట్టుకో....మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురించి అవాకులు చవాకులు పేలే స్థాయి నీది కాదు స్థాయిని మరిచి మాట్లాడితే ప్రజలే తగిన సమాధానం చెబుతారు ముందుగా మాట్లాడే పద్ధతి నేర్చుకో.విమర్శించే ముందు వాస్తవాలు తెలుసుకోబిఆర్ఎస్ పార్టీ నాయకులు, రాజకీయ విమర్శలు, చేయడానికి, కూడా ఒక హద్దు ఉంటుంది. ఆ హద్దు దాటితే మా కాంగ్రెస్ కార్యకర్తలు నీకు తగిన బుద్ధి చెపుతారు.తుమ్మల నాగేశ్వరరావు స్థాయిని అంచనా వేసే ముందు నీ స్థాయి ఏమిటో తెలుసుకో అమరేందర్! అని,ఓరుగంటి, రమేష్ బాబు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేస్తున్న మంత్రి తుమ్మల చేస్తున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక ఆరోపణలతో రాజకీయ పబ్బం గడుపుకుంటున్న మీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు!మారెళ్లపాడు ఎత్తిపోతల పథకంపై అవగాహన లేకుండా మాట్లాడుతున్న... కోడి. అమరేందర్,కు వాస్తవాలు తెలియవా?సీతారామ ప్రాజెక్టు, మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం విషయంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ చేస్తున్న ఆరోపణలు రాజకీయ లబ్ధి కోసం చేస్తున్నవే తప్ప, రైతుల ప్రయోజనాలపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం కావు. ప్రాజెక్టుల పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేయడం మానుకుని, వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్,బాబు,హితవు,పలికారు.ప్రాజెక్టులపై విమర్శలు చేసే ముందు గతంలో మీరేం చేశారు? ఇప్పుడు ఏం జరుగుతోందిఅనేది,ప్రజలకు,వివరించాలి.ప్రాజెక్టు పుట్టిన ప్రాంతానికి నీళ్లిక్కడని ప్రశ్నించే ముందు.. మారెళ్లపాడు పథకం గురించి తెలుసుకోండి! మండల రైతులకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం ద్వారా తుమ్మలచెరువు ఆయకట్టుకు నీటిని అందించే చర్యలు చేపట్టారు. ఈ పథకం ద్వారా తుమ్మలచెరువు ఆయకట్టు పరిధిలోని సుమారు 2,500 ఎకరాలతో పాటు, గొల్లగూడెం ప్రాంతంలో అదనంగా సుమారు 500 ఎకరాలకు సాగునీటి సదుపాయం కల్పించే దిశగా చర్యలు సాగుతున్నాయి. మొత్తంగా సుమారు 7,000 ఎకరాలకు నీటి ప్రయోజనం చేకూరేలా కృషి జరుగుతోంది. ఇది వాస్తవం కాదా? రైతులకు నీరు,అందించేందుకు,చేపడుతున్న పనులు కనిపించడం



లేదా? రైతులకు ప్రయోజనం కలిగించే పథకాన్ని కూడా రాజకీయ విమర్శలకు వాడుకోవడం బీఆర్ఎస్ నాయకుల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. ఎల్నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపడుతుంటే.. అవహేళన చేయడం సిగ్గుచేటు!రాబోయే రోజుల్లో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలను దృష్టిలో పెట్టుకుని దుమ్ముగూడెం ఆనకట్ట వద్ద తాత్కాలిక సాండ్ బ్యాగింగ్ పనులు చేపట్టడం, అందుబాటులో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించేందుకు చర్యలు తీసుకోవడం ప్రభుత్వ ముందుచూపుకు నిదర్శనం. అని ఆయన తెలిపారు.రైతులకు నీటి భద్రత కల్పించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు చేపడుతుంటే, వాటిని అర్థం చేసుకోకుండా వ్యక్తిగత విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసం? సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలంటే ప్రణాళికలు, సాంకేతిక చర్యలు, నీటి లభ్యతకు అనుగుణంగా పంపిణీ అవసరం నినాదాలతోనో, పత్రికా ప్రకటనలతోనో రైతుల పొలాల్లోకి నీళ్లు రావు. మంత్రుల ఇలాకాలకు నీళ్లు తరలిస్తున్నారనే ఆరోపణలకు ఆధారాలున్నాయా? ఇతర ప్రాంతాలకు నీటిని తరలిస్తున్నారని ఆరోపణలు చేయడం సులభం.కానీ టి కేటాయింపులు,విడుదల వివరాలు, ఆయకట్టు అవసరాలు, ప్రాజెక్టు నిర్వహణకు సంబంధించిన వాస్తవాలతో మాట్లాడాలి. ఆధారాలు లేకుండా ప్రజల్లో అపోహలు సృష్టించడం రైతులకు చేసే మేలు కాదు.అశ్వాపురం రైతులకు సాగునీరు అందాలన్నది, మండలంలో ప్రజలకు త్రాగునీరు అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. అందుబాటులో ఉన్న నీటిని రైతుల అవసరాలకు అనుగుణంగా,వినియోగించేందుకు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. అదే సమయంలో నీటి లభ్యత, సాంకేతిక పరిమితులు, సాగునీటి ప్రణాళికలను పరిగణనలోకి తీసుకోవాలి.పాయం వెంకటేశ్వర్లు పై విమర్శలు చేసే ముందు.. ఆయన కృషిని గుర్తించండి!స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రైతుల ప్రయోజనాల కోసం చేపడుతున్న కార్యక్రమాలను పక్కనపెట్టి, ఆయనపై ఆరోపణలు చేయడం ద్వారా సమస్య పరిష్కారం కాదు. మారెళ్లపాడు ఎత్తిపోతల, పథకం,పనులు, తుమ్మలచెరువు ఆయకట్టుకు నీరు అందించే ప్రయత్నాలు ప్రజలకు తెలియనివి,కావు.ప్రజాప్రతినిధిని ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. అదే సమయంలో అభివృద్ధి పనులపై వాస్తవాలను అంగీకరించే బాధ్యత కూడా ఉంది. రైతులకు ఉపయోగపడే పనులను రాజకీయ కక్షతో తక్కువ చేసి చూపడం బాధ్యతాయుతమైన ప్రతిపక్ష వైఖరి కాదు.బీఆర్ఎస్ నాయకులకు సూటి ప్రశ్నలు! గతంలో అధికారంలో ఉన్నప్పుడు అశ్వాపురం రైతుల సాగునీటి సమస్యకు మీరు సాధించిన శాశ్వత పరిష్కారం ఏమిటి?మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు ప్రయోజనం చేకూర్చే చర్యలను, ఎందుకు, స్వాగతించలేక పోతున్నారు? నీటి పంపిణీపై నిజంగా ఆందోళన ఉంటే ఆధారాలతో సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా, రాజకీయ,ఆరోపణలకే, ఎందుకు, పరిమితమవుతున్నారు? రైతులకు నీరు అందించేందుకు జరుగుతున్న ప్రయత్నాలకు సహకరిస్తారా? లేక ప్రతి అభివృద్ధి పనిని రాజకీయ వివాదంగా మార్చుతారా? కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాలే ముఖ్యం.... రాజకీయ ఆరోపణలతో అభివృద్ధిని అడ్డుకోలేరు.అశ్వాపురం రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు చేస్తున్న ప్రయత్నాలకు సహకరించాలి. సమస్యలు ఉంటే వాస్తవాలతో చర్చించాలి. రైతుల పేరుతో రాజకీయ పబ్బం గడుపుకోవడం మానుకోవాలి. రైతులకు కావాల్సింది రాజకీయ నాటకాలు కాదు.. సాగునీరు అందించాలి! ఆరోపణలు కాదు.. రైతాంగానికి, సాగునీరు అందించడమే.... ప్రధాన లక్ష్యం... ప్రజలకు త్రాగునీరు.... అందించడమే.... కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సంకల్పం అని ఓరుగంటి రమేష్ బాబు పేర్కొన్నారు.

పీఆర్సీని వెంటనే అమలు చేయాలి టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్

నేరేడుచర్లలో మూడు మండలాల మహాసభలు

సూర్యాపేట (నేరేడుచర్ల) అక్టోబర్ 25 (తొలివార్త): పెండింగ్ లో ఉన్న పే రివిజన్ కమిషన్ ను వెంటనే అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. నేరేడుచర్లలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకీడు మండల మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2024 తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 15 రోజుల్లో పెండింగ్ డీఏలన్నీ ఇస్తామని, పీఆర్సీ అమలు చేస్తామని ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత నేటి వరకు హామీలు నెరవేరలేదని విమర్శించారు.ప్రభుత్వం వెంటనే పే రివిజన్ కమిషన్ నివేదిక తెప్పించుకుని తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు పీఆర్సీ అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న మిగిలిన నాలుగు కరువు భత్యం బకాయిలను



వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, కొత్త బదులు ఏర్పాటు చేసే బదులు ఉన్న పాఠశాలలను అభివృద్ధి చేయాలని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించేందుకు మధ్యాహ్న భోజన రేట్లు పెంచాలని, పాఠశాలల్లో నాన్ టీచింగ్ స్టాఫ్ ను నియమించాలని, ప్రభుత్వ బదుల పట్ల ప్రజల్లో విశ్వాసం కలిగించేలా ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె. బాలసైదిరెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎన్. సాంబయ్య, నేరేడుచర్ల మండల కమిటీ అధ్యక్షులు ఆర్. శ్రీనయ్య, మండల ప్రధాన కార్యదర్శి బి. అక్కయ్య బాబు, గరిడేపల్లి మండల అధ్యక్షులు బి. నాగేశ్వరరావు, పాలకీడు మండల అధ్యక్షులు పి. వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు: ఎల్ శ్రీనివాసరావు;ఎన్. నరసింహారావు, నేరేడుచర్ల మండల ఎఫ్ డబ్ల్యూఎఫ్ కన్వీనర్ ఎన్. వెంకటేశ్వర్లు,

సిహెచ్. వెంకటేశ్వరరావు;

కె. వెంకటేశ్వరరావు, బి. వెంకట నరసయ్య, గరిడేపల్లి మండల ఎఫ్ డబ్ల్యూఎఫ్ కన్వీనర్ ఆర్. రవీందర్ రెడ్డి, వై. రామానుజం, ఎండి. మజీదా బేగం, డి. సైదమ్మ, టి. రాఘవరెడ్డి, బి. జైహింద్, ఎల్.వి. శేఖర్, బి. మహేష్, వి. రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు చేసుకోండి.

వైరా కౌన్సిలర్ మద్దినేని సునీత ప్రసాద్.



వైరా అక్టోబర్ 25 (తొలివార్త): ఖమ్మం-వరంగల్- నల్లగొండ పట్టబద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలోని అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని వైరా మున్సిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్ మద్దినేని సునీత ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని పట్టభద్రులు తమ అభిప్రాయాన్ని ఓటు ద్వారా తెలియజేసి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన పట్టభద్రులు నిర్ణయిత గడువులోగా అవసరమైన ధ్రువపత్రాలతో తమ పేరును ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని సునీత ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. పట్టబద్రులు ఈ ప్రక్రియ పై అవగాహన పెంచుకొని ఓటరు నమోదులో భాగస్వాములు కావాలని సునీత ప్రసాద్ కోరారు.

వార్డు మెంబర్ల ఫోరం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

వార్డు మెంబర్ల హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలి: పోగుల నాగార్జున రెడ్డి



గుర్రంపోడు అక్టోబర్ 25 (తొలివార్త):గుర్రంపోడు మండల వార్డు మెంబర్ల ఫోరం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ వార్డు మెంబర్ల ఫోరం రాష్ట్ర కోఆర్డినేటర్ పోగుల నాగార్జున రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల అధ్యక్షుడిగా రేపాక శివ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొమ్ము మహేష్, ప్రధాన కార్యదర్శిగా వాకిటి శివ ఎన్నికయ్యారు. మహిళా అధ్యక్షురాలిగా యానక మంగమ్మ, మహిళా ప్రధాన కార్యదర్శిగా పురుగుల పద్మ, యూత్ అధ్యక్షుడిగా షేక్ జహీర్ పాషా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా పోగుల నాగార్జున రెడ్డి మాట్లాడుతూ వార్డు మెంబర్ల హక్కుల సాధన, సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వార్డు మెంబర్లకు నెలకు రూ.3 వేల గౌరవ వేతనం, ప్రత్యేక హెల్త్ కార్డులు, మరణిస్తే కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాల్లో అభివృద్ధి పనుల శిలాఫలకాలపై వార్డు మెంబర్ల పేర్లు నమోదు చేయాలని, ప్రతి వార్డుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. వార్డు మెంబర్ల సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ కృషి చేస్తుందని సభ్యులు తెలిపారు.

పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి..

బంటు బద్రి



నూతనకల్, అక్టోబర్ 25 (తొలివార్త): పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కి పట్టబద్రులు మద్దతు తెలపాలని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యావంతుడైన సర్వోత్తమ్ రెడ్డి ని గెలిపించినట్లయితే నిరుద్యోగుల పట్ల పోరాటం చేసి వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తాడని తెలిపారు ఈ కార్యక్రమంలో గుండ గాని సైదులు కోల నరేష్ బంటు శ్రీను శివ ఇటికాల సైదులు కుశలవ వెంకటయ్య రాజు శీను రవి తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ మండల కేంద్రానికి నేడే ఎమ్మెల్యే రాక

కట్ట మల్లారెడ్డి



నూతనకల్.. అక్టోబర్ 25 (తొలివార్త):నేడే మండల కేంద్రానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ హాజరవుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి తెలిపారు ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యక్రమాలపై సమీక్ష. సామర్థ్య వృద్ధి పై జరిగే సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

కాళేశ్వరం వైఫల్యంపై కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



హైదరాబాద్, అక్టోబర్ 25 (తొలివార్త): కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యానికి బాధ్యత వహిస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని సీఎల్పీ కార్యాలయంలో ఆదివారం ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని, ముందుగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలకు సమాధానం చెప్పాలని హితవు పలికారు. రూ.30 వేల కోట్ల అంచనాతో ప్రారంభమైన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి లక్ష కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసినప్పటికీ, చివరకు ప్రాజెక్టు కుంగిపోయే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నీటిని నిల్వ చేయవద్దని జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్‌ఏ) స్పష్టంగా సూచించిందని పేర్కొన్నారు. కన్నెపల్లి పంపులను ప్రారంభించాలని మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు ప్రాజెక్టు వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని అన్నారు. పంపులు కనీసం పది గంటలపాటు కూడా పనిచేసే పరిస్థితి లేదని విమర్శించారు. కమీషన్ల కోసమే ప్రాజెక్టు డిజైన్లను మార్చి నిర్మాణం చేపట్టారని బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. దేశంలో మరెక్కడా లేని విధంగా తెలంగాణలోనే కాళేశ్వరం ప్రాజెక్టు ఎందుకు కుంగిపోయిందో ఆ పార్టీ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టును నిర్మించి ఉంటే తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా మారేదని అభిప్రాయపడ్డారు. కమీషన్లు రావనే ఉద్దేశంతోనే అప్పటి ప్రభుత్వం పలు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయలేదని ఆరోపించారు.రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పనితీరును ప్రశంసించారు. ఎల్‌నినో ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశాలున్న నేపథ్యంలో రైతులు నీటి వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధిక నీరు అవసరమయ్యే వరి సాగు విషయంలో రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు భరోసా కల్పించాల్సిన బీఆర్ఎస్ నాయకులు వాస్తవాలను పక్కనపెట్టి విమర్శలు చేయడం సరికాదన్నారు. బొగ్గు లభ్యతకు సంబంధించి తగిన ప్రణాళిక లేకుండా యాదాద్రి విద్యుత్ ప్రాజెక్టును నిర్మించడం వల్ల నష్టాలు ఏర్పడ్డాయని బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ప్రజాధనాన్ని భారీగా ఖర్చు చేసి కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యానికి కారణమైన నాయకులే తిరిగి ఆ ప్రాజెక్టును తమకు అప్పగించాలని కోరడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాధన వినియోగం, ప్రాజెక్టుల నిర్మాణం, వాటి వైఫల్యాలపై బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పకుండా కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు బాధ్యతారహితమైన వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు.

ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటర్లుగా

నమోదు చేసుకోండి సిపిఐ (ఎం) విజ్ఞప్తి

సిపిఐ ఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం.



వైరా అక్టోబర్ 25 (తొలివార్త): ఖమ్మం-వరంగల్- నల్లగొండ పట్టబద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలో ఉన్న అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును నమోదు చేయించుకోవాలని సిపిఐఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్ర విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల సమస్యలపై పోరాడే అభ్యర్థులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు ప్రతి అర్హులైన పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. సిపిఐ ఎం వామపక్షాల మద్దతుతో ప్రజాసంఘాల అభ్యర్థి ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో ప్రస్తావిస్తూ నిరుద్యోగులు ఉద్యోగులు యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతు గా నిలిచే అభ్యర్థికే అవకాశం కల్పించడంలో పట్టభద్రుల ఓటు నమోదు కీలకమైన పేర్కొన్నారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో కీలకమైన హక్కు అని అర్హులైన పట్టభద్రుడు ఎవరు నిర్లక్ష్యం చేయకుండా నిర్ణయిత గడువులోగా తమ పేరులను ఓటరు జాబితాలు నమోదు చేసుకోవాలని భూక్య వీరభద్రం విజ్ఞప్తి చేశారు.

బండారి లేఔట్ డివిజన్ లో

పట్టభద్రుల ఓటు నమోదు అవగాహనా సదస్సు



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 25 (తొలివార్త):ప్రతి నిధి. అర్హులైన పట్టభద్రులంతా ఓటరుగా నమోదు కావాలి: కొలన్ హన్మంత్ రెడ్డి.కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని బండారి లేఅవుట్ డివిజన్,పూజిత ఎంక్లేవ్ లో హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటు నమోదు అవగాహనా సదస్సు బండారి లేఔట్ డివిజన్ అధ్యక్షులు వరగాని వాసు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పట్టభద్రులు ఓటరు నమోదుపై అవగాహన పెంచుకోవడంతో పాటు, ఎన్నికల ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సామ రామ్ మోహన్ రెడ్డి కి ఓటు వేసి, ప్రజాస్వామ్య పరిరక్షణలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని హన్మంత్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమం నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి,డివిజన్ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి నన్నపనేని యశోద దేవి, మురళి, ఆలేటి శ్రీనివాస్ రావు,మౌళేశ్వర్ రావు, రాయల దీపక్ సిద్దనోల సంజీవ్ రెడ్డి, పూజిత ఎంక్లేవ్ అసోసియేషన్ సభ్యులు,కాలనీ వసూలు, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం కోసం... ఎల్వోసీ సదుపాయం.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 25 (తొలివార్త): ప్రతి నిధి. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మంజూరు చేయించిన సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ పత్రాలను ఆయా డివిజన్లకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఈరోజు చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అనారోగ్యంతో ఉన్న ప్రతీ పేదవాడికి మెరుగైన వైద్య సదుపాయం అందాలనే లక్ష్యంతో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ వెనువెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఎల్వోసీని మంజూరు చేయించి నిరుపేదల ఆరోగ్య రక్షకులుగా నిలిచారని అన్నారు. కావున అర్హులైన ప్రతీ పేదవారు మెరుగైన వైద్యం కోసం ఎల్వోసీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఎల్వో సి లబ్ధిదారుల వివరాలు..

125 - గాజుల రామారం డివిజన్ లెనిన్ నగర్ కు చెందిన మహేందర్ చౌహాన్, తండ్రి జై గోవింద్ (రూ.1,50,000/-) 130 - సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీకి చెందిన ఎల్.ఇందిరా తండ్రి సత్యనారాయణ (రూ.2,00,000/-), సుభాష్ నగర్ డివిజన్ రాంరెడ్డి నగర్ కు చెందిన టి.రామచంద్ర రావు, తండ్రి సత్యనారాయణ (3,50,000/-).. సీఎంసీ నిజాంపేట్ సర్కిల్ నిజాంపేట్ కు చెందిన తల్లారి శిరీష భర్త తల్లారి మల్లేష్ (రూ.2,50,000/-) ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, ఆగం రాజు, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు వారాల వినోద్, గుబ్బల లక్ష్మీనారాయణ, రాజ్ కుమార్, ప్రవీణ్, సాంబశివరెడ్డి, ప్రవీణ్, శివా నాయక్, సమ్మయ్య యాదవ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ పిలుపు

కరీంనగర్ సమావేశంలో కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 25 (తొలివార్త):ప్రతి నిధి. కరీంనగర్: ఏఐసీసీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా చేపట్టిన "ఓట్ బచావో -- దేశ్ బచావో" కార్యక్రమంలో భాగం

మాదాపూర్ సున్నం చెరువు పరిధిలో అక్రమ బోర్లు - తొలగించిన హైడ్రా

మాదాపూర్ సున్నం చెరువు పరిసర ప్రాంతాల్లో ఏళ్లుగా సాగుతున్న అక్రమ నీటి దందాపై హైడ్రా ఉక్కుపాదం మోపింది. రెవెన్యూ, పోలీసుల సహకారంతో జేసీబీల సాయంతో అక్రమ బోర్లను, పైప్ లైన్లను సమూలంగా ధ్వంసం చేసింది.ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది. కానీ మాదాపూర్‌లోని సున్నం చెరువు పరిధిలో మాత్రం వాటర్ మాఫియా రెచ్చిపోతోంది. ఇళ్ల అవసరాల పేరుతో వందల అడుగుల లోతులో బస్తీ ఇళ్లలో గుట్టుగా బోర్లు వేశారు. భారీ పైపుల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసి పెద్ద మోటార్లతో రోజూ లక్షల లీటర్ల నీటిని తోడేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఇలా తోడిన ప్రమాదకర లోహాలు ఉన్న నీటిని ట్యాంకర్ల ద్వారా ఇక్కడి నుంచి చుట్టుపక్కల ప్రాంతాలకు విక్రయిస్తూ వాటర్ మాఫియా కోట్లు గడిస్తోంది. వీళ్లు ఇలా నీటిని తోడేస్తుండటంతో సున్నం చెరువులోకి ఎన్ని వరద నీళ్లు వచ్చినా నిండని పరిస్థితి ఏర్పడింది. చుట్టుపక్కల కాలనీల్లో ఏకంగా వెయ్యి అడుగుల మేర బోర్ వేసినా చుక్క నీరు రావడం లేదని స్థానికులు వాపోతున్నారు.

బోర్లను తొలగించిన హైడ్రా

గతంలో ఎన్నిసార్లు కంప్లైంట్ ఇచ్చినా, అధికారులు వచ్చి బోర్లు సీజ్ చేసి వెళ్లినా మాఫియా తీరు మారలేదు. దీంతో విసుగెత్తిపోయిన



జనాలు నేరుగా హైడ్రాకు ఫిర్యాదు చేశారు. వాటర్ మాఫియా విక్రయిస్తున్న నీటిలో ప్రమాదకర లోహాలు ఉండటంతో పరిస్థితి సీరియస్‌గా తీసుకున్న హైడ్రా 4 టీమ్స్‌తో రంగంలోకి దిగింది. రెవెన్యూ, పోలీసుల సమక్షంలో సున్నం చెరువు పరిసరాల్లో భారీ ఆపరేషన్ చేపట్టింది. జేసీబీల సాయంతో అక్రమ బోర్లను గుర్తించి, వాటర్ మాఫియా ఏర్పాటు చేసిన పైప్ లైన్ నెట్‌వర్క్‌ను పూర్తిగా ధ్వంసం చేసింది. తవ్విన కొద్దీ భారీ ఎత్తున బోర్లు, అండర్ గ్రౌండ్ పైప్ లైన్లు బయటపడుతుండటం చూసి అధికారులు సైతం అవాక్కయ్యారు. దీంతో మళ్లీ తిరిగి వాడటానికి వీల్లేకుండా బోర్లను సమూలంగా తొలగించేశారు.

అధికారులపై చర్యలకు సిద్ధం

రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ జిల్లాల బోర్డర్ లో ఉన్న ఈ ఏరియాలో ముఖ్యంగా శేర్లింగంపల్లి మండలం గుట్టల బేగంపేట సర్వే నంబర్ 63లో ఈ అక్రమాలు ఎక్కువగా జరుగుతున్నట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. ప్రాథమికంగా 12 అక్రమ బోర్లను గుర్తించి, ఇప్పటికే వాటిలో ఆరింటిని తొలగించారు. కరెంట్ బిల్లుల ఆధారంగా గృహ అవసరాల పేరుతో కమర్షియల్‌గా నీటిని అమ్ముకుంటున్న వారిని పట్టుకుని కఠిన చర్యలు తీసుకునేందుకు రెవెన్యూ శాఖ రెడీ అయింది. పైగా బోర్లు వేసిన మిషన్ల యాజమానులు, వీటికి పర్మిషన్ ఇచ్చిన అధికారులపైనా కూడా యాక్షన్ తీసుకోవడానికి హైడ్రా సిద్ధమైంది.“గతంలో తాగునీటికి పనికిరావని ల్యాబ్ రిపోర్టులు వచ్చినా, రోడ్లెక్కి ధర్నాలు చేసినా పట్టించుకోలేదు. కానీ హైడ్రానే ఇప్పుడు నేరుగా అక్రమ బోర్లను తొలగించడం సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమాన్ని ఇక్కడితో ఆపకుండా, మళ్లీ ఈ మాఫియా రెచ్చిపోకుండా చూసేందుకు ఓ ప్రత్యేక కమిటీ వేయాలి” – స్థానికులుఅక్రమ బోర్లపై ఉక్కుపాదం మోపిన హైడ్రాపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. హైడ్రా చెరువుల సుందరీకరణ పనులతో పాటు, ఇలా భూగర్భ జలాలను కాపాడటం వల్ల భవిష్యత్‌లో తమ నీటి కష్టాలు తీరుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

నీటి వృథాకు పాల్పడితే రూ.5 వేల జరిమానా జలమండలి హెచ్చరిక

హైదరాబాద్‌లో తాగునీటి వృథాపై జలమండలి కఠిన చర్యలు చేపట్టాలని నిర్ణయించింది. ఎండీ అశోక్ రెడ్డి నీటి వృథాను నివారించేందుకు ప్రత్యేక మార్గదర్శకాలను జారీ చేశారు. హైదరాబాద్ నగరంలో తాగునీటి వృథాపై జలమండలి కఠిన చర్యలు చేపట్టాలని నిర్ణయించింది. జలమండలి ట్యాంకర్ల ద్వారా జరిగే నీటి వృథాపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎండీ అశోక్ రెడ్డి, వృథాను నివారించేందుకు ప్రత్యేక మార్గదర్శకాలను జారీ చేశారు. ట్యాంకర్ల ద్వారా నీటి వృథాకు పాల్పడితే నవంబర్ 1 నుంచి సంబంధిత ట్యాంకర్ యజమానికి రూ.5 వేల జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అదే ట్యాంకర్ రెండో సారి నిబంధనలు ఉల్లంఘిస్తే, రిజిస్ట్రేషన్ రద్దు చేస్తామని స్పష్టం చేశారు. నీటి లీకేజీలు, మూతలు లేని ట్యాంకర్లను ఫిల్లింగ్ స్టేషన్ల వద్ద ఉపయోగించవద్దని అధికారులను అశోక్ రెడ్డి ఆదేశించారు.

బాధ్యతగా వ్యవహరించాలి

ట్యాంకర్లపై మూతలు సరిగా లేకపోవడం వల్ల రవాణా సమయంలో నీరు రోడ్డుపై వృథాగా పోతున్నట్లు జలమండలి గుర్తించింది. ఈ నేపథ్యంలో ట్యాంకర్లలో నీటిని నింపడం, రవాణా సమయంలో తప్పనిసరిగా పాటించాల్సిన నిబంధనలు అమలు చేయాలని ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగాల జనరల్ మేనేజర్లను ఆదేశించారు. ట్యాంకర్లలో నీటిని నింపే ముందు లీకేజీలు, మూతల పరిస్థితిని పరిశీలించాలని, లోపాలను గుర్తిస్తే వాటిని సరిచేసే వరకు నీటిని నింపరాదని స్పష్టం చేశారు. ఈ విషయంలో ట్యాంకర్ల యజమానులు, డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని ఎండీ అశోక్ రెడ్డి సూచించారు.

నీరు, విద్యుత్ వినియోగాన్ని తగ్గించేలా చర్యలు

ఎల్‌నినో కారణంగా నీటి ఎద్దడి, తీవ్రమైన తాగునీటి కొరతను అధిగమించడం కోసం హైదరాబాద్ జలమండలి కఠినమైన నిర్ణయాలు తీసుకుంటోంది. జలమండలి పరిధిలోని అన్ని కార్యాలయాల్లో నీరు, విద్యుత్ వినియోగాన్ని కనీసం 20% మేర తగ్గించేలా చర్యలు చేపట్టాలని ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నీటి పొదుపును ప్రజా ఉద్యమంగా మార్చాలంటే, ముందుగా జలమండలి కార్యాలయాల్లోనే ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ మేరకు అన్ని కార్యాలయాల్లో నీరు, విద్యుత్ పొదుపునకు సంబంధించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జలమండలి కార్యాలయాల్లో ఎయిర్ కండిషనర్ల ఉష్ణోగ్రతను తప్పనిసరిగా 25 డిగ్రీల సెల్సియస్ వద్దే ఉంచాలని, సాయంత్రం 5 గంటల తర్వాత ఏసీల వినియోగాన్ని నిలిపివేయాలని స్పష్టం చేశారు. ఏసీల నుంచి వెలువడే నీటిని వృథాగా పోనివ్వకుండా సేకరించి మొక్కల పెంపకం, శుభ్రత, తాగునీరు అవసరం లేని పనులకు పునర్వినియోగించాలని సూచించారు.

పబ్‌కు రూ.20 వేల జరిమానా

తాగునీటికి ఉపయోగించాల్సిన మంచినీటిని చాలా మంది ఇళ్ల ముందు రోడ్లు కడగడానికి, కార్లు, బైక్‌లు వాష్ చేయడానికి



వాడుతున్నారు. కమర్షియల్ పబ్‌లు, హోటళ్లలో ఇష్టానుసారంగా వృథా చేస్తున్నారు. ఈ కారణంగా ఇటీవల జూబ్లీహిల్స్ రోడ్ నంబర్-45 లోని ఫోర్ ఫాదర్స్ పబ్‌కు జలమండలి రూ.20 వేల జరిమానా విధించింది. నీటి దుర్వినియోగానికి పాల్పడిన ఆ పబ్‌కు తాగునీటి కనెక్షన్‌ను తొలగించారు. కమర్షియల్ వాటర్ ట్యాంకర్ల సరఫరా కూడా నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు.

ఈ నంబర్‌కు ఫిర్యాదు చేయాలి

హోటళ్లు, రెస్టారెంట్లు, పబ్‌లలో నీటిని వృథా చేస్తే కనెక్షన్లు కట్ చేస్తామని జలమండలి అధికారులు హెచ్చరించారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రతి నీటి చుక్క పొదుపుగా వాడుకోవాలని సూచించారు. నీటి వృథాపై ఫొటోలు, వీడియోల ద్వారా 99499 30003 వాట్సాప్ నంబర్, 155313 కు ఫిర్యాదు చేయాలని కోరారు.

బంగాళాఖాతంలో బలపడిన వాయుగుండం రాష్ట్రానికి తుపాను ముప్పు

అర్నబ్ తుపాను అతి తీవ్ర తుపానుగా మారి రాష్ట్రంలోని 12 జిల్లాలపై ప్రభావం చూపనుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అత్యవసర పరిస్థితులు ఎదుర్కొనేలా విద్యుత్ శాఖ అధికారుల ప్రణాళికలు రచిస్తున్నారు. తూర్పు మధ్య, ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం వాయుగుండంగా బలపడింది. ఇది ప్రస్తుతానికి విశాఖపట్నానికి 820 కిలోమీటర్లు, కాకినాడకు 910, మచిలీపట్నంకు 1020 కి.మీ, బాపట్లకు 1100 కి.మీ.దూరంలో కేంద్రీకృతమైంది. ఇవాళ తీవ్ర వాయుగుండంగా బలపడే అవకాశం ఉంది. సోమవారం ఉదయానికల్లా తూర్పు మధ్య, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో తుపాను (అర్నబ్)గా రూపాంతరం చెందనుందని వాతావరణ శాఖ, విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడించారు.మంగళవారం ఉదయం నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్రతుపానుగా బలపడే అవకాశం ఉండగా ఆ తర్వాత, ఇది వాయువ్య దిశగా పయనించి అతి తీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. బుధవారం ఉదయానికి ఇది బాపట్ల-విశాఖపట్నం మధ్య అతి తీవ్ర తుపానుగా తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో గంటకు



115 నుంచి125 కిలోమీటర్లు గరిష్టంగా 140 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది.ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడించారు.అర్నబ్ తీవ్ర తుపాను కారణంగా 12 జిల్లాల్లో అత్యంత భారీవర్షాలు కురవనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇది ఈ నెల 28 నాటికి తీవ్ర ప్రభావం చూపనున్నట్లు వెల్లడించారు. మరోవైపు తుపాను ప్రభావంపై ఏపీఈపీడీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అధికారులను ఆదేశించారు.ఆయా జిల్లాల్లో అతి భారీ వర్షాలు: తుపాను ప్రభావంతో ఈ నెల 27, 28 తేదీల్లో విశాఖ, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, బాపట్ల, గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా, పార్వతీపురం మన్యం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో అతి భారీ వర్షాలు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురవనున్నాయి. ఈ నెల 29 నాటికి తుపాను తీవ్రత కాస్త తగ్గనుంది. ఆ రోజు ఏలూరు, పశ్చిమగోదావరి, అల్లూరి, విశాఖ, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.మరోవైపు అత్యవసర పరిస్థితులనైనా సమర్థంగా ఎదుర్కొనేందుకు అప్రమత్తంగా ఉండాలని ఏపీఈపీడీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ అధికారులను ఆదేశించారు. తుపాను పరిస్థితులపై టెలికాన్ఫరెన్స్ ద్వారా 12 జిల్లాల సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశం.. పాల్గొన్న

ఎమ్మెల్యే.లు పాయం వెంకటేశ్వర్లు డాక్టర్ తెల్లం వెంకట్రావు డిసిసి అధ్యక్షురాలు దేవి ప్రసన్న

కొత్తగూడెం అక్టోబర్ 25 (తొలివార్త): రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో చేపట్టాల్సిన ముందస్తు సన్నద్ధత, ‘ఓట్ బచావో -- దేశ్ బచావో’ కార్యక్రమం, ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించిన పలు కీలక అంశాలపై నాయకులు చర్చించారు. ఈ సమావేశంలో పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు,పాల్గొన్నారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఎల్‌నినో ప్రభావం వల్ల ఎదురయ్యే పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికలు, ప్రజలకు సంబంధించిన అంశాలపై అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరంపై సమావేశంలో చర్చించారు. అదే విధంగా పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడం, నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం, రానున్న ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలకు అవసరమైన సన్నద్ధతపై దృష్టి సారించారు.ప్రజా సమస్యలపై అప్రమత్తంగా ఉండాలి: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించడం, ప్రజలకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం ముఖ్యమని పేర్కొన్నారు. పార్టీ చేపడుతున్న కార్యక్రమాల లక్ష్యాలను ప్రజలకు వివరించడంతో పాటు, నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో ఎదురయ్యే పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అవసరమైన ముందస్తు సన్నద్ధతపై దృష్టి పెట్టాలని, ‘ఓట్ బచావో -- దేశ్ బచావో’ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు.పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఈ సమావేశంలో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రజా,సమస్యల, పరిష్కారంతో, పాటు, కాంగ్రెస్,పార్టీ, చేపడుతున్నకార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి నాయకుడు,కార్యకర్త, బాధ్యతాయుతంగా, వ్యవహరించాలని,ే ఎర్పొన్నారు. పార్టీ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, క్షేత్రస్థాయిలో ప్రజలతో నిరంతర,సంబంధాలు,కొనసాగించాలని, సూచించారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి పట్టభద్ర ఓటర్లతో,సమన్వయం,పెంచుకోవాలని, పార్టీ,విధానాలు,





కార్యక్రమాలను వారికి వివరించాలని తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేసేలా ‘ఓట్ బచావో -- దేశ్ బచావో’ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో పరిస్థితులను ముందుగానే అంచనా వేసి, అవసరమైన అంశాలపై సంబంధిత నాయకులు, అధికారులతో సమన్వయంతో,వ్యవహరించాలని తన,అభిప్రాయాలను, వెల్లడించారు.,‘ఓట్ బచావో -- దేశ్ బచావో’ కార్యక్రమంపై చర్చ,‘ఓట్ బచావో -- దేశ్ బచావో’ కార్యక్రమం ద్వారా ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కు ప్రాధాన్యత, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అవగాహన పెంపొందించే అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమం ఉద్దేశాలను ప్రజలకు వివరించడంతో పాటు, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని చర్చించారు.ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలకు సన్నద్ధత ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయడం, పట్టభద్ర ఓటర్లతో నిరంతర సంబంధాలు కొనసాగించడం, ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించడం వంటి అంశాలకు ,ప్రాధాన్యతనిచ్చారు. కాంగ్రెస్, పార్టీ,శ్రేణుల, మధ్య,సమన్వయాన్ని,పెంపొందించుకుంటూ ఎన్నికల సన్నద్ధతను పటిష్టం చేసుకోవాలని చర్చించారు.ఈ సమావేశంలో ఏఐసీసీ కోఆర్డినేటర్ మేడి వెంకటేశ్, పీసీసీ కోఆర్డినేటర్ దుద్దిళ్ల శ్రీనుబాబు, పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు, మరియు భద్రాచలం ఇల్లెందు అశ్వారావుపేట ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, కోరెం కనకయ్య, జారే ఆదినారాయణ, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి రమేష్ బాబు, మణుగూరు మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, బూర్గంపాడు మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి కరకగూడెం మండలే అధ్యక్షుడు ఇక్బాల్ హుస్సేన్, జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు మహిళా నాయకురాలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

భారత్ విస్తార్ యాప్ రైతులకు సాగులో ఏఐ సాయం



కేంద్ర ప్రభుత్వం అన్నదాతలకు అండగా ఉండడం కోసం కృత్రిమ మేధతో భారత్ విస్తార్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. భారత్ విస్తార్ యాప్ ప్రకృతి వైపరీత్యాల కారణంగా విపత్తులు ఏర్పడి పంట సాగు సమయంలో చీడపీడలతో కర్షకులు ప్రతి ఏటా నష్టాల పాలవుతున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం అన్నదాతలకు అండగా ఉంటూ సేద్యం లాభసాటిగా మార్చేందుకు శ్రీకారం చుట్టింది. కృత్రిమ మేధతో సాగుకు సాంకేతిక సాయం అందిస్తోంది. దీని కోసం భారత్ విస్తార్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా విత్తనశుద్ధి, సాగు పద్ధతులు, చీడపీడల నివారణ, సమగ్ర సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులు, పంట ఉత్పత్తులకు మార్కెటింగ్, మద్దతు ధరలు మొదలైన అన్ని రకాల సేవలు పొందవచ్చు.పంటల సాగులో మెలకువలు : రబీ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ఏఐ భారత్ విస్తార్ యాప్‌ను రైతులు సద్వినియోగం చేసుకొని పంటల సాగులో మెలకువలు నేర్చుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. రైతన్నలు పొలంలో నిలబడి పంటకు ఆశించిన చీడపీడలు, తెగుళ్ల చిత్రం తీసి పంపిస్తే, వెంటనే ఆ సమస్య ఏంటి, ఏ మందు ఎంత మోతాదులో వాడాలి వంటి తదితర వివరాలు క్షణాల్లో చూపిస్తోంది. సాగు చేయాల్సిన పంట వివరాలు నమోదు చేస్తే మేలైన విత్తనాలు ఎక్కడ లభ్యమవుతాయో యాప్ తెలియజేస్తుంది. ఏ పంటైనా దిగుబడి చేతికందిన తర్వాత ఏ మార్కెట్‌లో విక్రయిస్తే లాభాలు వస్తాయో సూచిస్తోంది.అన్ని ప్రాంతీయ భాషల్లో : ఏ కాలంలో ఏ పంట సాగు చేయాలో వాతావరణ పరిస్థితులను అంచనా వేసి నిర్ణయిస్తోంది. ప్రకృతి విపత్తులు, ఈదురు గాలులు, భారీ వర్షాలు, వరదలు, వడగండ్ల నుంచి పంటను రక్షించుకునే పద్ధతులను వివరిస్తోంది. కేంద్ర సర్కారు తీసుకొచ్చిన భారత్ విస్తార్ యాప్ అన్ని ప్రాంతీయ భాషల్లోనూ అందుబాటులో ఉంది. ఇది కర్షకులకు కలిసొచ్చే అంశం. చరవాణులు వాడే రైతులు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే ఎన్నో ఉపయోగాలున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వారు యాప్‌ను వినియోగించుకోవాలని వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు కోరుతున్నారు.

పింఛన్ బకాయిలపై హైకోర్టు కీలక తీర్పు.. దరఖాస్తు తేదీ నుంచే చెల్లించాలని ఆదేశం

పింఛన్ దరఖాస్తులను అధికారులు సుదీర్ఘకాలం పెండింగ్‌లో ఉంచినట్లయితే, ఆ కాలానికి సంబంధించిన బకాయిలను కూడా తప్పనిసరిగా చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు స్పష్టం చేసింది. పరిపాలనాపరమైన జాప్యం కారణంగా దరఖాస్తును ఆలస్యంగా ఆమోదించినప్పటికీ, దరఖాస్తు చేసుకున్న తేదీ నుంచే పింఛన్ బకాయిలను చెల్లించాల్సి ఉంటుందని న్యాయస్థానం తేల్చిచెప్పింది.గుంటూరు జిల్లా పొన్నూరు మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన తాడిశెట్టి తిరుపతమ్మ ఈ మేరకు హైకోర్టును ఆశ్రయించారు. దివ్యాంగుల పింఛన్ పొందుతున్న ఆమె భర్త హరికృష్ణ 2023 జులైలో అనారోగ్యంతో మరణించారు. అనంతరం ఆమె వితంతు పింఛన్ కోసం 2024 మార్చి 16న దరఖాస్తు చేసుకున్నారు. అయితే, అధికారులు ఆ పింఛన్‌ను 2026 ఫిబ్రవరి నుంచి మాత్రమే మంజూరు చేశారు. దీంతో, దరఖాస్తు చేసిన నాటి నుంచి మధ్యంతర కాలానికి సంబంధించిన బకాయిలను చెల్లించాలని కోరుతూ ఆమె కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఈ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ కె. శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పింఛన్ దరఖాస్తులను 21 పనిదినాల్లోగా పరిష్కరించాలని ఆయన గుర్తు చేశారు. సకాలంలో స్పందించకుండా ఎన్నికల కోడ్ వంటి కారణాలను సాకులుగా చూపడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద 2024 జులై 1 నుంచి మూడు నెలల బకాయిలతో కలిపి పింఛన్ చెల్లించేందుకు ప్రభుత్వం జారీ చేసిన జీవోను ఈ సందర్భంగా న్యాయస్థానం ప్రస్తావించింది.ఈ నేపథ్యంలో, పిటిషనర్ దరఖాస్తు చేసుకున్న నాటి నుంచే బకాయిలు పొందేందుకు అర్హులని కోర్టు తీర్పునిచ్చింది. కోర్టు ఉత్తర్వులు అందిన ఎనిమిది వారాల్లోగా ఈ ప్రక్రియను పూర్తి చేసి, బకాయిలు చెల్లించాలని అధికారులను ఆదేశించింది.

చైతన్యపురిలో మర్రి గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూం ఘన ప్రారంభం





హైదరాబాద్, అక్టోబర్ 25 (తొలివార్త): హైదరాబాద్ చైతన్యపురిలో పిల్లర్ నంబర్ 1563 వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మర్రి గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూం ఆదివారం ఘనంగా ప్రారంభించారు. మర్రి గోల్డ్ బ్రదర్స్ ముఖ్య అతిథులుగా హాజరై షోరూంను ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమం సందడిగా సాగింది.

ప్రారంభోత్సవ ప్రత్యేక ఆఫర్లు

షోరూం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని వినియోగదారుల కోసం ప్రారంభ ప్రత్యేక ఆఫర్లను ప్రకటించారు. బంగారు ఆభరణాలపై 1 నుంచి 11 శాతం వరకు ప్రత్యేక రాయితీ, తయారీ రుసుములు (నో మేకింగ్ చార్జెస్) లేకుండా ఆభరణాలను అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రారంభోత్సవ ప్రత్యేక ఆఫర్‌లో భాగంగా వస్తు సేవల పన్నును (జీఎస్టీ) వినియోగదారుల తరపున తామే చెల్లిస్తామని ప్రకటించారు. వజ్రాభరణాలపై ప్రత్యేక ధరలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వజ్రాల ఆభరణాల ధర రూ.49 వేల నుంచి ప్రారంభమవుతుందని వెల్లడించారు. సాధారణ వెండి అపరాణాలపై ఎలాంటి రుసుము లేనిది తెలిపారు.వెండి ఆభరణాలపై కూడా ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

వినియోగదారులకు ప్రత్యేక ఆహ్వానం

బంగారు, వజ్రాభరణాల కొనుగోలుదారులు ప్రారంభోత్సవ ప్రత్యేక ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ ఆఫర్ కూకట్ పల్లి షోరూంలో కూడా అందుబాటులో ఉందని తెలిపారు. చైతన్యపురి, హైదరాబాద్‌లో పిల్లర్ నంబర్ 1563 వద్ద మర్రి గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూం అందుబాటులో ఉంది. ప్రారంభోత్సవం సందర్భంగా వినియోగదారులకు ప్రత్యేక ఆఫర్లతో ఆభరణాలను అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

గోదావరి జలాలను ఒడిసి పట్టి త్రాగునీరు సాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యం

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



భద్రాద్రి జిల్లా అక్టోబర్ 25 (తొలివార్త): అశ్వాపురం మండలపరిధిలోని కుమ్మరిగూడెం సమీపంలో ఆదివారం దుమ్ముగూడెం ఆనకట్టను సందర్శించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఈ సందర్భంగా, సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులతో మంత్రి మాట్లాడుతూ,ఎల్ నినో,ప్రభావం,నేపథ్యంలో,సరైన వర్షాలు లేకపోవడంతో, రానున్న రోజులలో ప్రజలు గాని, వ్యవసాయ రైతులకు సాగునీరు, త్రాగునీరు, సమస్యలు,తలెత్తకుండా, ముందస్తుగానే ప్రభుత్వం అన్ని విధాలుగా, ప్రత్యేక చర్యలు చేపడుతుందని గోదావరి జలాలను ఒడిసి పట్టి, ప్రజలకు వేసవిలో త్రాగునీటి, అవసరాలు తీర్చడమే ప్రధాన లక్ష్యమని అధికారులకు మంత్రి తుమ్మల,నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో ముత్యాలరావు సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు, జిల్లా అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, మాజీ సర్పంచ్ కాక రాములు, సామకూరి వెంకన్న నరసింహారావు, వెంకటరమణ లంక మల్ల కొండలరావు, మట్ట వీరభద్ర రెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ బట్ట సత్యనారాయణ, తెల్లం వీరభద్రం, వివిధ గ్రామపంచాయతీల సర్పంచులు ఉప సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు కా

ఉదయాన్నే బ్రష్ చేయొద్దు బోలెడు లాభాలు మిస్



మార్నింగ్ లేవగానే బ్రష్ చేయడం అందరికీ అలవాటు. కానీ ఉద్దేశపూర్వకంగానే ఈ పద్ధతిని మానుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు. మనం రాత్రి పడుకున్నాక ఉత్పత్తి అయ్యే లాలాజలంలో విటమిన్ బి12 ఉంటుంది. ఈ విటమిన్ ను శరీరం తయారు చేయదు. కాబట్టి ఆహారం లేదా సప్లిమెంట్స్ ద్వారా తీసుకోవాల్సిన అవసరం ఉంది. దానికి బదులు ఉదయం పూట బ్రష్ చేసేకు ముందే.. నిద్ర లేవగానే నీళ్లు తాగితే ఆ లాలాజలంలోని విటమిన్ బి12 ను చిన్న ప్రేగు శోషించుకుంటుంది అంటున్నారు నిపుణులు. దీనివల్ల దంతక్షయం, దంత సమస్యలు దరిచేరవని సూచిస్తున్నారు. నోటి పుండ్లను నివారించడం, చిగుళ్ల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం నుంచి నోటి కణజాల సమగ్రత, నరాల పనితీరు, హృదయనాళ ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడం వరకు అనేక ప్రయోజనాలు ఉంటాయి. రక్త కణాలను ఏర్పరచడంలో, డిఎన్ఏ సృష్టి, జీవక్రియకు సహాయపడుతుంది.

బ్రెయిన్ ఈటింగ్ అమీబాతో కేరళలో 20 మంది మృతి

కేరళను వణికిస్తున్న బ్రెయిన్ ఈటింగ్ అమీబా

ఇప్పటి వరకు 69 కేసుల నమోదు

మృతుల్లో మూడు నెలల పసికందు కూడా



'బ్రెయిన్-ఈటింగ్ అమీబా'గా పిలుస్తున్న నాగ్లేరియా ఫౌలెరీ కారణంగా ప్రైమరీ అమీబిక్ మెనింగోఎన్సెఫాలిటిస్ (పీఏఎం) వ్యాధి కేరళను వణికిస్తోంది. తాజా గణాంకాల ప్రకారం ఈ ఏడాది ఇప్పటివరకు రాష్ట్రంలో 69 కేసులు నమోదు కాగా, వారిలో 20 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ వ్యాధికి గురైనవారిలో మూడు నెలల పసికందు నుంచి 91 ఏళ్ల వృద్ధుల వరకు ఉండటం గమనార్హం.ఈ అమీబా వెచ్చని, నిల్వ ఉన్న మంచినీటిలో నివసిస్తుంది. ముఖ్యంగా చెరువులు, నదులు, సరైన క్లోరినేషన్ లేని స్విమ్మింగ్ పూల్స్‌లో ఇది ఎక్కువగా ఉంటుంది. ఈ అమీబా కలుషితమైన నీటిలో స్నానం చేయడం లేదా ఈత కొట్టడం ద్వారా ముక్కు ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుంది. అక్కడి నుండి మెదడుకు చేరుకుని, మెదడు కణజాలాన్ని వేగంగా నాశనం చేస్తుంది. ఇది ప్రాణాంతకమైన మెదడు వాపుకు దారితీస్తుంది.ఈ వ్యాధి లక్షణాలు ప్రారంభంలో సాధారణ జ్వరం లేదా మెదడువాపు వ్యాధిని పోలి ఉంటాయి. వాటిలో తీవ్రమైన తలనొప్పి, జ్వరం, వాంతులు, మెడ పట్టేయడం, మూర్ఛ వంటివి ఉంటాయి. వ్యాధి ముదిరే కొద్దీ, స్పృహ కోల్పోవడం, కోమా వంటి లక్షణాలు కనిపిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా ఈ వ్యాధి మరణాల రేటు 97 శాతం కాగా, కేరళలో మెరుగైన నిర్ధారణ, చికిత్స వల్ల మరణాల రేటు 24 శాతంగా ఉంది. కేసుల పెరుగుదల నేపథ్యంలో, కేరళ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా హైఅలర్ట్‌ను ప్రకటించింది. ప్రతి ఎన్సెఫాలిటిస్ కేసును నిశితంగా పరిశీలించాలని ఆదేశాలు జారీ చేసింది. దీనివల్ల అమీబా కేసులను త్వరగా గుర్తించడం సాధ్యమైంది. ప్రజలు కలుషిత నీటిలో స్నానం చేయకుండా, ఈత కొట్టకుండా జాగ్రత్త వహించాలని ఆరోగ్య శాఖ సూచించింది. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ వ్యాప్తిపై నిఘా పెట్టింది. జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం (ఎన్‌సీడీసీ) సహాయంతో చర్యలు తీసుకుంటోంది. ఈ వ్యాధి విషయంలో ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

అంతరించిపోతున్న పక్షి జాతి కోసం 50 కోట్లు ఖర్చు

అత్యంత అరుదైన పక్షి 'కలివికోడి' సంరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కృషి

కొండూరు సమీపంలో 3 వేల ఎకరాల్లో అభయారణ్యం ఏర్పాటు

తొలిసారిగా 1848లో పెన్నా నది పరీవాహక ప్రాంతంలో గుర్తింపు



అంతరించిపోతున్న ఓ పక్షి జాతిని సంరక్షించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూ.కోట్లల్లో ఖర్చు చేస్తున్నాయి. ఏకంగా 3 వేల ఎకరాల్లో అభయారణ్యం ఏర్పాటు చేశాయి. ఎనభైలలోనే అంతరించిపోయిందనుకున్న పక్షి 'కలివికోడి' కోసం తిరుపతి ఎస్వీయూ పరిశోధకుల బృందం నాలుగేళ్ల పాటు అన్వేషణ జరిపింది. వైఎస్సార్ కడప జిల్లా బద్వేలు ప్రాంతంలోని లంకమలలో 2002లో ముంబయి నేచురల్ హిస్టరీ సొసైటీ ఈ పక్షి పాదముద్ర, కూతను రికార్డు చేసింది.జిల్లాలోని కొండూరు సమీపంలోని చిట్టదవుల్లో ఈ పక్షుల జాడ కనిపించడంతో ప్రభుత్వం అక్కడ 3 వేల ఎకరాల్లో శ్రీలంకమల్లేశ్వర అభయారణ్యాన్ని ఏర్పాటుచేసింది. అక్కడ కలివికోడి ఉనికిని గుర్తించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.50 కోట్ల వరకూ వెచ్చించాయి. పక్షి పరిశోధక బృందం సభ్యులు గత జులై, ఆగస్టు నెలల్లో అక్కడ వారాల తరబడి పరిశోధనలు సాగించి ఈ పక్షిని గుర్తించారు. వాటి కూతను రికార్డు చేశారు.కలివికోడి సుమారు 27 సెంటీమీటర్ల పొడవు ఉంటుందని, దీని కూత దాదాపు 200 మీటర్ల దూరం వరకు వినిపిస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. ఎగిరే సామర్థ్యం లేకపోవడంతో కలివికోడి దట్టమైన పొదల్లో నివసిస్తుంటుందని తెలిపారు. పగటిపూట నిద్రించడం, రాత్రిపూట ఆహారం కోసం అన్వేషించడం కలివికోడి లక్షణమని, గులక రాళ్లను సేకరించి వాటి మధ్య గుడ్లు పెడతాయని పేర్కొన్నారు.తొలిసారిగా 1848లో పెన్నా నది పరీవాహక ప్రాంతంలో కలివికోడి కనిపించిందని పరిశోధకులు తెలిపారు. అనంతరం 1985 జనవరి 5న రెడ్డిపల్లె వాసి చిన్న ఐతన్న ఈ పక్షిని పట్టుకుని అటవీశాఖ అధికారులకు అప్పగించారు. ఆ తర్వాత ఈ జాతి అంతరించిపోయినట్లు పక్షిశాస్త్ర నిపుణులు చెబుతూ వచ్చారు.

'కళ్లు తిరగడం, తలనొప్పి'గా ఉంటోందా

మీరూ ఈ తప్పు చేస్తున్నారేమో చెక్ చేసుకోండి!

డీహైడ్రేషన్ లక్షణాలు - రోజుకు ఎంత వాటర్ తాగాలి?



శరీరానికి తగినంత నీరు అవసరమని డాక్టర్లు పదేపదే చెబుతుంటారు. రోజుకు కనీసం 1.5 నుంచి 2 లీటర్లు నీళ్లు తాగాలంటున్నారు. కానీ, ఈ ఉరుగులు, పరుగుల జీవితంలో చాలామంది ఈ విషయాన్ని అంతగా పట్టించుకోవడం లేదు. దీంతో డీహైడ్రేషన్‌కు గురవ్వడం, శరీర అవయవాల పనితీరు మందగించడం తదితర సమస్యలతో ఇబ్బందలుపడుతున్నారు. అయితే డీహైడ్రేషన్‌కు గురైనప్పుడు శరీరంలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

నిరంతర అలసట : చాలా మంది రాత్రిళ్లు బాగా నిద్రపోయినప్పటికీ.. ఉదయం అలసటగా ఫీల్ అవుతుంటారు. అందుకు శరీరంలో నీటి శాతం తక్కువగా ఉండడమే కారణం అంటున్నారు నిపుణులు. నీరు తగ్గినప్పుడు రక్త పరిమాణం తగ్గుతుందని చెబుతున్నారు. దీనివల్ల ఆక్సిజన్, పోషకాలను సరఫరా చేయడానికి గుండె మరింత కష్టపడాల్సి వస్తుందని పేర్కొంటున్నారు.

నెమ్మదిగా మొదలయ్యే తలనొప్పి : శరీరంలో నీటి శాతం తగ్గిపోయినప్పుడు, మెదడు కణజాలం తాత్కాలికంగా కుంచించుకుపోవచ్చంటున్నారు నిపుణులు. దీనివల్ల ఏర్పడే ఒత్తిడి మార్పులు తలనొప్పికి దారితీస్తుందని పేర్కొంటున్నారు. అయితే, నీరు సరిగా తాగడం వల్ల ఇలాంటి తలనొప్పులు తగ్గుతాయని పరిశోధనలు చెబుతున్నాయి. శరీరం డీహైడ్రేషన్‌కు గురైనప్పుడు తలనొప్పి, అలసట, ఆకలి లేకపోవడం లేదా చక్కెర తినాలనే కోరిక, కండరాల తిమ్మిరి, మలబద్ధకం లాంటి లక్షణాలు కనిపిస్తాయని ఎశ్రీవజవశ్రీఖఅఎఖశ్రీఅఅఅఖ అధ్యయనం పేర్కొంది.

పొడిబారిన చర్మం : చర్మం మన శరీరంలో అతిపెద్ద అవయవం. డీహైడ్రేషన్‌గా ఉన్నప్పుడు చర్మం కాంతివిహీనంగా లేదా తక్కువ సాగే గుణంతో కనిపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. చర్మంపై చిన్న చిన్న గీతలు కూడా స్పష్టంగా కనిపిస్తాయని పేర్కొంటున్నారు.

ముదురు రంగు మూత్రం : మూత్రం రంగు మన ఆరోగ్య పరిస్థితిని తెలియజేస్తుంది. లేత గడ్డి రంగులో ఉంటే హైడ్రేషన్‌గా ఉన్నట్లు, ముదురు పసుపు రంగులో ఉంటే శరీరానికి మరిన్ని ద్రవాలు అవసరమని నిపుణులు తెలియజేస్తున్నారు.

మలబద్ధకం : జీర్ణక్రియ సాఫీగా సాగడానికి నీరు చాలా ముఖ్యం. శరీరంలో తగినంత నీరు లేనప్పుడు, వ్యర్థాల నుంచి పేగులు నీటిని పీల్చుకుంటాయని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల మలం గట్టిపడి మలబద్ధకం ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నారు.

అకస్మాత్తుగా తీపి పదార్థాలు తినాలనిపించడం : తీపి కోరికలు ఎప్పుడూ ఆకలి వల్లనే కలగవు. కాలేయం శక్తి కోసం గ్లూకోజ్‌ను విడుదల చేయాలంటే నీరు అవసరం. హైడ్రేషన్ తగ్గినప్పుడు ఈ ప్రక్రియ మందగిస్తుందంటున్నారు నిపుణులు. దీంతో మెదడు చక్కెర అవసరమని తప్పుగా అర్థం చేసుకుంటుందని చెబుతున్నారు.

కండరాల తిమ్మిర్లు, కళ్లు తిరగడం : సోడియం, పొటాషియం వంటి ఎలక్ట్రోలైట్స్ సమతుల్యత నీటిపై ఆధారపడి ఉంటుంది. నీరు లేకపోతే కండరాలు సులభంగా తిమ్మిర్లకు గురవుతాయంటున్నారు నిపుణులు. అలాగే, త్వరగా లేచి నిలబడినప్పుడు కళ్లు తిరిగినట్లు అనిపించవచ్చని వివరిస్తున్నారు.

ఎంత నీరు తాగాలి: శరీరానికి ఎంత నీరు అవసరమనేది.. వయస్సు, వాతావరణం, శ్రమను బట్టి మారుతుంటాయని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా పెద్దలు రోజుకు 2 నుంచి 3 లీటర్ల ద్రవాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. స్థిరమైన శక్తి, లేత రంగు మూత్రం, క్రమబద్ధమైన మూత్ర విసర్జన వంటివి మీరు తగినంత హైడ్రేటెడ్‌గా ఉన్నారని చెప్పే స్పష్టమైన సంకేతాలని తెలియజేస్తున్నారు. మాములుగా మహిళలు రోజుకు సగటున 9 కప్పులు, పురుషులు సగటున 13 కప్పుల నీటిని తాగాలని అధ్యయనం పేర్కొంది.

ఇన్ఫెక్షన్లు, జబ్బులు రాకుండా ఉండాలంటే..!



చక్కని మట్టివాసన, స్వచ్ఛమైన, చల్లటి గాలులు...మొత్తానికి వర్షాకాలం వచ్చేసింది. దీంతో మండే ఎండలనుంచి భారీ ఊరట లభించింది. కానీ వర్షాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలి.ముఖ్యంగా చిన్నపిల్లలు, పెద్దవారి ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ వహించాలి. ఎందుకంటే హాయినిచ్చే చిరుజల్లులే జలుబు, జ్వరం, అలెర్జీలు , ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని కూడా మోసుకొస్తాయి. ఆహారం, నీరు కలుషితమయ్యే అవకాశాలూ ఎక్కువే. అందుకే రోగ నిరోధక శక్తిని పెంచే, పోషకాలను అందించే ఆహారాన్ని తీసుకోవాలి. అవేంటో చూద్దాం రండి.

వర్షాకాలంలో వాతావరణం తేమగా ఉంటుంది. ఫలితంగా వ్యాధికారక క్రిములు చెలరేగే అవకాశం ఉంది. దీంతో రోగనిరోధక వ్యవస్థ ప్రభావితమవుతుంది. తేమ గట్‌లో హానికరమైన బ్యాక్టీరియా , శిలీంధ్రాల పెరుగుదలను కూడా పెంచుతుంది. ఇది గట్ ఫ్లోరాకు అంతరాయం కలిగిస్తుంది. ఇన్ఫెక్షన్లు చుట్టుముట్టుతాయి. కలుషితమైన ఆహారం, నీరుతో రోగాలు ప్రబలుతాయి. సాధ్యమైనంతవరకు ఈ సీజన్‌లో కాలి చల్లార్చిన నీళ్లను తాగాలి. ఆహారాలను కూడా వేడి వేడిగా తినడం ఉత్తమం. వంట ఇంట్లో సులభంగా లభించే పదార్థాలతో ఆరోగ్యాన్ని కాపాడు కోవచ్చు. పసుపు :మన నిత్యం ఆహారంలో పసుపును చేర్చుకోవాలి. ఇందులోని కర్కుమిన్ శక్తి వంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచి,అలెర్జీ రాకుండా కాపాడుతుంది. అల్లం: యాంటీ ఇన్ఫ్లమేటరీ ,యాంటీ మైక్రోబయల్ ఏజెంట్ అంది. ఇది జీర్ణక్రియకు సహాయప డుతుంది. వాపును తగ్గిస్తుంది. శ్వాసకోశ సమస్యలతో పోరాడటానికి సహాయ పడుతుంది. వెల్లుల్లి: యాంటీ బయాటిక్, యాంటీవైరల్ లక్షణాల పవర్‌హౌస్ వెల్లుల్లి. రోగనిరోధక వ్యవస్థను బలప రుస్తుంది, జలుబు, దగ్గు, ఇతర ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో సాయ పడుతుంది. పెరుగు : ప్రో బ యో టి క్స్‌తో నిండిన పెరుగు మెరుగైన జీర్ణక్రియకు తోడ్పడుతుంది. ఆరోగ్య కరమైన గట్ బ్యాక్టీరియాను ప్రోత్సహిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచి జీర్ణశయాంతర ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. కాకరకాయ:కాకర యాంటీ మైక్రోబయల్లక్షణాలు జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తాయి.రక్తంలో చక్కెర నిర్వహణలో సహాయపడతాయి అలాగే ఈ సీజన్‌లోలభించే బీర,సొర లాంటి తీగ జాతి కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి.

తాజా ఆకుకూరలు : తోటకూర, బచ్చలికూర, పాలకూర తదితర ఆకుకూరలనుఎక్కువగా తీసుకోవాలి. విటమిన్లు, ఖనిజాలు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. రోగనిరోధక శక్తిని బలోపేతం చేసి,ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

సిట్రస్ పండ్లు: రోగ నిరోధక శక్తిని పెంచే సిట్రస్ పండ్లను ఎక్కువగా తీసుకోవాలి. నారింజ, నిమ్మలో విటమిన్ సీ పుష్కలంగా ఉంటుంది. కీలకమైన రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

తులసి: ఆయుర్వేదంలో తులసి ఔషధ గుణాలకు అపారమైన ప్రాముఖ్యత ఉంది. రోగ నిరోధక శక్తిని పెంచే సామర్థ్యాలతో పాటు , తులసి చికాకు కలిగించే అలెర్జీ లక్షణాలతో పోరాడుతుంది. తాజా తులసి ఆకులను నమలవచ్చు. లేదా టీలో నాలుగు తులసి ఆకులు వేసుకున్నా మంచిదే. ముఖ్యంగా చిన్నపిల్లలకు కొద్దిగా అల్లం, తులసి ఆకులతో మరగించిన నీళ్లకు కొద్దిగా తేనె కలిపి తాగిస్తే మంచిది.

వీటితో పాటు చల్లని వాతావరణానికి దూరంగా ఉండాలి. పిల్లలు, పెద్దవాళ్లు చలినుంచి కాపాడే ఉలెన్ దుస్తులు వాడాలి. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మాస్క్ ధరించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలి.

ప్రతి ముగ్గురు భారతీయుల్లో ఒకరు ఈ ప్రమాదకరమైన వ్యాధితో బాధపడుతున్నారు"



చాలా మందిలో, ఫ్యాటీ లివర్ సమస్యలు మధుమేహం, అధిక రక్తపోటు, గుండె జబ్బులు మరియు అనేక ఇతర వ్యాధుల ముందు ఉంటాయి. ఫ్యాటీ లివర్ చాలా ప్రమాదకరమైన వ్యాధి. దీని వల్ల చాలా ప్రమాదకరమైన వ్యాధులు వస్తాయి. భారత్‌లో ఈ వ్యాధి వేగంగా విస్తరిస్తోంది. భారతీయుల్లో ముగ్గురిలో ఒకరికి ఫ్యాటీ లివర్ వ్యాధి ఉంది. ఈ విషయాన్ని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఇటీవల ఓ సదస్సులో తెలిపారు. నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ అనేది సాధారణ జీవక్రియ కాలేయ రుగ్మత అని నిపుణులు చెబుతున్నారు, ఇది తరువాత సిర్రోసిస్ మరియు ప్రైమరీ లివర్ క్యాన్సర్‌గా మారుతుంది. చాలా మందిలో, ఫ్యాటీ లివర్ సమస్యలు మధుమేహం, అధిక రక్తపోటు, గుండె జబ్బులు మరియు అనేక ఇతర వ్యాధుల ముందు ఉంటాయి.

కొవ్వు కాలేయం అంటే ఏమిటి?.....

చాలా మందిలో, ఫ్యాటీ లివర్ సమస్యలు మధుమేహం, అధిక రక్తపోటు, గుండె జబ్బులు మరియు అనేక ఇతర వ్యాధుల ముందు ఉంటాయి. ఫ్యాటీ లివర్ చాలా ప్రమాదకరమైన వ్యాధి. దీని వల్ల

శరీరంలో ప్రోటీన్, లిపిడ్ మరియు బిలిరుబిన్‌లను నియంత్రించడానికి కాలేయం పనిచేస్తుంది. ఆహారంలో ఎక్కువ కొవ్వు మరియు కేలరీలు తీసుకోవడం మరియు తక్కువ శారీరక శ్రమ చేయడం వల్ల కాలేయంలో కొవ్వు పేరుకుపోతుంది, దీనిని ఫ్యాటీ లివర్ అంటారు. ఈ సమస్య మద్యపానం చేసేవారిలోనే కాకుండా అధిక బరువు మరియు %దీవీ×% ఉన్న తాగనివారిలో కూడా ఎక్కువగా ఉంటుంది.

ఫ్యాటీ లివర్ పెరగడానికి కారణాలు....

భారత్, యూరప్ దేశాల్లో జీవనశైలి, ఆహారంలో చాలా మార్పులు చోటుచేసుకున్నాయని, వీటి కారణంగా మధుమేహం, ఊబకాయం వంటి మెటబాలిక్ సిండ్రోమ్స్ పెరుగుతున్నాయని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. దీని కారణంగా, నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ వ్యాధి కేసులు కూడా పెరుగుతున్నాయి. తక్కువ బరువు ఉన్న వ్యక్తులు కూడా ఎక్కువ ప్రమాదంలో ఉన్నారు. నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ మరియు ఆల్కహాలిక్ లివర్ డిసీజ్ స్టీటోసిస్ నుండి స్టీటోహెపటైటిస్ సిర్రోసిస్ మరియు హెచ్‌సిసి వరకు ఒకే విధమైన ప్రభావాలను చూపుతాయి. భారతదేశంలో, ఈ వ్యాధి చాలా తక్కువ బరువు ఉన్నవారిలో దాదాపు 20% మందిలో సంభవిస్తుంది, అయితే పాశ్చాత్య దేశాలలో, నాన్-ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ వ్యాధి యొక్క చాలా సందర్భాలలో ఊబకాయానికి సంబంధించినవి. మీ ఆహారంలో కొవ్వు మరియు కార్బోహైడ్రేట్‌లను తగ్గించండి., శారీరక శ్రమను పెంచండి., కొవ్వు కాలేయాన్ని తగ్గించడం గురించి మీ డాక్టర్‌తో మాట్లాడండి.

మీ పేరు మీద ఎన్ని సిమ్ కార్డులు ఉన్నాయో చెక్ చేసుకోండి

లేకుంటే మీకు భారీ జరిమానా తప్పదు..



హైదరాబాద్: ప్రభుత్వం ప్రతి ఐదేళ్లలో ప్రజలకు ఏదో ఒక మెలిక పెడుతోంది. ఇప్పుడు తాజాగా సిమ్ కార్డుల పరిమితిపై దృష్టి సారించింది. గతంలో గుర్తింపు కార్డు ఏదో ఒకటి ఉంటే సరిపోయేది. తర్వాత రాను రాను నియమాలు పెంచేశారు. గతంలో రెసిడెన్స్ సర్టిఫికేట్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్, ఇన్కమ్ సర్టిఫికేట్, కేస్ట్ సర్టిఫికేట్ ఇలా ఉంటుండేవి. వాటి తర్వాత రేషన్ కార్డు, ఓటర్ కార్డు, పాన్ కార్డు, ఆధార్ కార్డు అంటూ నియమాలు పెంచేశారు. ఇప్పుడు తాజాగా మీకు ఎన్ని సిమ్ కార్డులు ఉండాలో అంక్ష పెడుతున్నారు. అసలు టెలికామ్ చట్టం ఏమి చెబుతోంది? ఒక వ్యక్తి (జమ్మూకశ్మీర్, అస్సాం, ఈశాన్య రాష్ట్రాలు తప్పించి) ఏ రాష్ట్ర పౌరుడైనా తన పేరిట తొమ్మిది వరకు సిమ్ కార్డులు కలిగి ఉండొచ్చని నియమం ఉంది. కొత్త టెలికామ్ చట్టం 2023 ప్రకారం నిర్ధారించిన దానికన్నా ఎక్కువ సిమ్ కార్డులు ఉంటే బాధ్యుడిని చేస్తారు. మీరు ఆరు లేక తొమ్మిది కన్నా ఎక్కువ సిమ్ కార్డులను కలిగి ఉంటే మీరు పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుంది. మొదటి సారి చేసే అపరాధానికి రూ. 50000 పెనాల్టీ, తర్వాత అదే తప్పు చేస్తే రూ.200000 వరకు పెనాల్టీ పెరుగుతుంది. ప్రస్తుతానికి సిమ్ కార్డులపై పరిమితి ఖచ్చితంగా ఆచరించనప్పటికీ, మోసపూరితంగా సిమ్ కార్డులు తీసుకుంటే మూడేళ్ల జైలు శిక్ష, రూ. 50 లక్షల వరకు జరిమాన పడే అవకాశం ఉంది. నిర్దిష్ట పరిమితికి మించి మీరు సిమ్ కార్డులు కలిగి ఉంటే, లేదా మీ పేరిట వేరే వారు సిమ్ కార్డులు తీసుకున్నా మీరు భాధ్యులు కావొచ్చు. మీ పేరిట ఎన్ని సిమ్ కార్డులున్నవి ట్రాక్ చేసుకోండి. మీ పేరు మీద వేరే వారు సిమ్ కార్డు తీసుకుని మోసపూరిత వ్యవహారాలకు ఉపయోగిస్తే%ా%మీకు ముప్పు రావొచ్చు. అందుకనే మీ పేరిట ఎన్ని సిమ్ కార్డులు ఉన్నాయన్నది చెక్ చేసుకోండి. అందుకు మీరు 'సంచార్ సాథీ' స్టెప్ అనే పోర్టల్ కు వెళ్లి అప్పుడప్పుడు చెక్ చేసుకోవాలి. సంచార్ సాథీ పోర్టల్ మీ ఆధార్ కార్డుతో ఎన్ని సిమ్ కార్డులు ఉన్నాయో చూపుతుంది. దానిలో మీకు మూడు ఆప్షన్లు కనిపిస్తాయి- అవి: 'నాట్ మై నంబర్', 'నాట్ రిక్వయిర్డ్', 'రిక్వయిర్డ్' అని మూడు ఆప్షన్లు ఉంటాయి. మీరు మీకు కావలసిన ఆప్షన్ పై క్లిక్ చేయాల్సి ఉంటుంది. తన పేరిట తొమ్మిది కన్నా ఎక్కువ సిమ్ కార్డులున్న వారు రీ-వెరిఫికేషన్ చేసుకోవలసి ఉంటుంది. మీ మొబైల్ నంబర్ రీ-వెరిఫికేషన్ కోసం ఫ్లాగ్ అయి ఉంటే మీరు మూడు ఆప్షన్లలో ఏదో ఒకటి చేయాల్సి ఉంటుంది. ఆ మూడు ఆప్షన్లు: సరెండర్/ ట్రాన్స్ ఫర్/ డిస్ కనెక్షన్. నిర్ధారిత సంఖ్య కన్నా ఎక్కువ సిమ్ కార్డులు ఉంటే మీకు నోటీస్ రావొచ్చు. నోటీసు రాక ముందే మీరు మీ పరిమితిలో ఉంటే మీకు ఎలాంటి పెనాల్టీ పడదు. కానీ నోటీసు వచ్చిందో పెనాల్టీ తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కనుక తస్మాత్ జాగ్రత్త!

భారీగా పెరిగిన సన్న బియ్యం ధరలు.. కిలో రూ.90 నుంచి రూ.100



రాష్ట్రంలో బియ్యం ధరలు రాకెట్ వేగంతో దూసుకెళ్తున్నాయి. క్వాలిటీ సన్న రకం బియ్యానికి కిలో రూ.90 నుంచి రూ.100 పలుకుతున్నట్లు తెలుస్తోంది. అయితే నిజంగానే సన్న బియ్యం కొరత ఉందా అని చాలా మందికి డౌట్ వస్తుంది. ఎందుకంటే రాష్ట్రంలో గత సంవత్సరం వరకు వరి భారీగా పండింది. ఈ సంవత్సరం వర్షాకాలంలో కూడా వరి సాగు బాగానే ఉంది. కానీ సన్న బియ్యం ధరలు ఎందుకు పెరుగుతున్నాయని సామాన్యులు చర్చించుకుంటున్నారు. ఎల్ నినో బూచి చూపి వ్యాపారులు బియ్యాన్ని బ్లాక్ చేసి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని సామాన్యులు కోరుతున్నారు.10 నెలల క్రితం వరకు సన్నబియ్యం కిలో రూ.45-50 నుంచి పలుకేవి. ఇక మేలు రకాలు రూ.60-65కే లభించేవి. ఇప్పుడు ధరలు అమాంతం పెరిగాయి. వచ్చే ఏడు, ఎనిమిది నెలల్లో కరువు వస్తుందని ఇప్పుడే సన్నబియ్యం ధరలు పెంచుతున్నారు. నాణ్యత, రకం, ప్రాంతాన్ని బట్టి కిలో రూ.60 నుంచి రూ.85-90 వరకు విక్రయిస్తున్నారు. కొన్ని చోట్లు రూ.100 కూడా తీసుకుంటున్నారు. మూడు నెలల వ్యవధిలోనే 30-40 శాతంపైగా ధరలు పెంచారు. మరోవైపు రేషన్ బియ్యం కిలో రూ.12 నుంచి రూ.16 కొనుగోలు చేసి.. వాటిని ప్రాసెసింగ్ చేసి.. కిలో రూ.50 నుంచి రూ.60 లకు విక్రయిస్తున్నారు. బంగారం ధర రూ. 2 లక్షలకు.. సిల్వర్ రూ. 4 లక్షలకు వెళ్లడం ఖాయం.. బులియన్ నిపుణులు తాజా అంచనాలివిగో.. దీనిపై కూడా ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కాగా మిల్లర్లు, హోల్‌సేల్ వ్యాపారులు గోదాముల్లో లక్షల టన్నుల సన్నబియ్యాన్ని అక్రమంగా దాచిపెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. వరి పంట సాగు విషయానికొస్తే.. 2019-20లో రాష్ట్రంలో ధాన్యం దిగుబడి 72 లక్షల టన్నులు ఉంటే..2025-26 నాటికి 148.30 లక్షల టన్నులకు పెరిగింది. రాష్ట్ర అవసరాలకు మించి ధాన్యం ఉత్పత్తి అవుతుంటే ధరలు తగ్గాల్సి పోయి.. పెరగడం ఏంటని నిపుణులు ప్రశ్నిస్తున్నారు. ఇదంతా కృత్రిమ కొరతగా చెబుతున్నారు. వ్యాపారులు రైతుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి భారీ ధరకు ప్రజలకు విక్రయిస్తున్నారు. ప్రస్తుతం సన్న వడ్లు క్వింటా రూ.2800 నుంచి రూ.3100 పలుకుతోంది. అంటే కిల్లో రూ.31 పడుతుంది. అంటే కిలో వడ్లకు 700 గ్రాముల వరకు బియ్యం వస్తాయి. దీంతో వ్యాపారులు కిలో బియ్యం రూ.60 నుంచి రూ.70 లకు విక్రయిస్తున్నారు. గతంలో ప్రభుత్వం 5 లక్షల టన్నుల సన్న వడ్లను వేలం వేస్తే కనీస ధరకు సైతం కొనుగోలు చేసేందుకు మిల్లర్లు, వ్యాపారులెవరూ ముందుకు రాలేదని అధికారులు చెబుతున్నారు. కాని ఇప్పుడు పరిస్థితి మారింది. మరో విశేషం ఏమిటంటే.. ప్రభుత్వం రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇస్తోంది. చాలా మంది ఈ బియ్యమే తింటున్నారు. డిమాండ్ భారీగా లేనప్పటికీ బియ్యం ధరలు భారీగా పెరుగుతున్నాయి. బియ్యం ధరలు ఇలా పెరిగితే సామాన్యులకు ఇబ్బందులు తప్పవు. సన్న బియ్యం ధరలు పెరగడంతో హోటల్లో కూడా ధరలు పెంచుతున్నారు. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

“నువ్వుంటే చాలు గెలుస్తాం” కోచ్‌ల నమ్మకాన్ని నిలబెట్టిన తిలక్ వర్మ



న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టీ20లో భారత జట్టు అద్భుత విజయం సాధించింది. ఓటమి అంచున నిలిచిన జట్టును యువ సంచలనం తిలక్ వర్మ తన అద్భుత బ్యాటింగ్‌తో గెలిపించాడు. క్రైస్ట్‌చర్చ్‌లోని హేగ్లీ ఓవల్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో, 181 పరుగుల లక్ష్య ఛేదనలో భారత్ చివరి ఓవర్‌లో విజయాన్ని అందుకుంది. కేవలం 26 బంతుల్లో అజేయంగా 51 పరుగులు చేసిన తిలక్ వర్మ ‘ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్’గా నిలిచాడు.మ్యాచ్ అనంతరం తిలక్ వర్మ మాట్లాడుతూ, తన అద్భుత ఇన్నింగ్స్ వెనుక ఉన్న స్ఫూర్తిని వెల్లడించాడు. “ఈ రోజు ఆటకు ముందు, నేను కోచ్ గౌతమ్ గంభీర్ సర్, బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ సర్‌తో మాట్లాడాను. వారు నాతో ఒక్కటే చెప్పారు, ‘మేమంతా నిన్ను నమ్ముతున్నాం, యావత్ భారత్ నిన్ను నమ్ముతోంది. నువ్వు ఆఖరి వరకు క్రీజులో ఉంటే, కచ్చితంగా మ్యాచ్ గెలిపిస్తావు’ అని. వారి మాటలే నా మదిలో మెదిలాయి. అందుకే ఆటను వీలైనంత ముందుకు తీసుకెళ్లాలనుకున్నాను” అని తిలక్ వివరించాడు.ఒక దశలో 10.5 ఓవర్లకు 70 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి భారత్ తీవ్ర కష్టాల్లో పడింది. ఆ సమయంలో క్రీజులోకి వచ్చిన తిలక్ వర్మ, ముందుగా నమన్ ధీర్ (17 బంతుల్లో 31)తో కలిసి ఆరో వికెట్‌కు 42 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. నమన్ ఔటైన తర్వాత, మరో తెలుగు ఆటగాడు నితీశ్ కుమార్ రెడ్డి (13 బంతుల్లో 26 నాటౌట్) క్రీజులోకి వచ్చాడు.ఇద్దరు తెలుగు ఆటగాళ్లు కలిసి కివీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. ఓటమి ఖాయమనుకున్న దశ నుంచి అద్భుతమైన భాగస్వామ్యంతో జట్టును విజయతీరాలకు చేర్చారు. వీరిద్దరూ కలిసి అజేయంగా 69 పరుగులు జోడించి, మరో బంతి మిగిలి ఉండగానే భారత్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించారు. ఈ గెలుపుతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2-0 ఆధిక్యంలో నిలిచింది. మ్యాచ్ తర్వాత “నితీశ్ రెడ్డి, నేను.. కలిసి మ్యాచ్‌ను ముగించడం చాలా ఆనందంగా ఉంది” అని తిలక్ చెప్పడం విశేషం.

ఓ వైపు ఆర్థికమాంద్యం మరో వైపు ఏఐతో ఉద్యోగాల ముప్పు

భవిష్యత్తు సంక్షోభంపై గోల్డ్‌మన్ సాక్స్..



గత రెండేళ్లుగా ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ మేధ సాంకేతికత శ్రామిక శక్తిపై చూపే ప్రభావంపై తీవ్ర చర్చ జరుగుతోంది. ప్రస్తుతానికి ఉద్యోగాలపై ఏఐ ప్రభావం తక్కువగానే కనిపిస్తున్నప్పటికీ.. భవిష్యత్తులో వచ్చే ఆర్థిక మాంద్యం సమయంలో ఏఐ వల్ల భారీ ఎత్తున ఉద్యోగాల కోత వేగవంతమయ్యే ప్రమాదముందని దిగ్గజ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ ‘గోల్డ్‌మన్ సాక్స్’ తన నూతన పరిశోధనా నివేదికలో సంచలన విషయాలను వెల్లడించింది. గోల్డ్‌మన్ సాక్స్ సీనియర్ ఆర్థికవేత్త జోసెఫ్ బ్రిగ్స్ రూపొందించిన ఈ విశ్లేషణ ప్రకారం.. అమెరికా, ఇతర అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలలో ఏఐ సాంకేతికత ఉత్పాదకతను సుమారు 15 శాతం వరకు పెంచుతుందని అంచనా వేశారు. అయితే ఈ పరివర్తన కాలంలో దాదాపు 9 శాతం మంది కార్మికులు (అంటే ప్రతి 11 మందిలో ఒకరు) తమ ఉద్యోగాలను కోల్పోయే ప్రమాదం ఉంది. దీనికి తోడు కంపెనీలు కొత్త నియామకాలను నెమ్మదించడం వల్ల ఉపాధిపై అదనంగా మరో 3 శాతం మేర ప్రతికూల భారం పడనుందని విశ్లేషించారు. దశాబ్ద కాల వ్యవధిలో కేవలం అమెరికాలోనే దాదాపు 1.5 కోట్ల (15 మిలియన్ల) మంది కార్మికులు దీని వల్ల తీవ్ర ప్రభావానికి లోనవుతారని స్పష్టం చేశారు. సాంకేతిక మార్పులు, కార్మిక మార్కెట్ల చరిత్రను పరిశీలిస్తే ఒక స్పష్టమైన నమూనా కనిపిస్తుందని జోసెఫ్ బ్రిగ్స్ వివరించారు. ఆర్థిక వ్యవస్థ బలంగా ఉన్న సమయంలో కంపెనీలు ఉద్యోగాలను తగ్గించడానికి అంతగా ఆసక్తి చూపవు. కానీ, వ్యాపార మందగమనం లేదా ఆర్థిక మాంద్యం ఏర్పడినప్పుడు కంపెనీలు తమ నిర్వహణ వ్యయాలను తగ్గించుకోవడానికి ఉద్యోగులను తొలగించి, ఆ స్థానంలో వేగంగా ఆటోమేషన్, ఏఐ సాంకేతికతలను ప్రవేశపెడతాయి. 1980ల ప్రారంభంలో వచ్చిన మాంద్యం, 2001 డాట్ కామ్ బబుల్, 2008 గ్లోబల్ ఫైనాన్షియల్ సంక్షోభం మరియు 2020 మహమ్మారి సమయంలో ఆటోమేషన్ వల్ల సాధారణ ఉద్యోగాలు గణనీయంగా తుడిచిపెట్టుకుపోవడమే ఇందుకు నిదర్శనమని నివేదిక ఎత్తిచూపింది. రాగిని ఇప్పుడే కొనిపెట్టుకోండి.. భవిష్యత్తులో చేతికి చిక్కదంటున్న గోల్డ్‌మన్ సాక్స్.. గతంలో సాంకేతిక పరిణామాల వల్ల ప్రభావితమైన 25 విభిన్న రకాల వృత్తుల డేటాను పరిశీలిస్తే, జాతీయ నిరుద్యోగ రేటులో ప్రతి 1 శాతం పెరుగుదలకు, సదరు వృత్తుల్లో ఐదేళ్ల కాలంలో అదనంగా 4 శాతం ఉద్యోగాలు క్షీణించాయని బ్రిగ్స్ కనుగొన్నారు. ఈ విశ్లేషణ అక్టోబర్ 2025లో గోల్డ్‌మన్ సాక్స్ విశ్లేషకులు దేవిడ్ మెరికల్, పియర్‌ఫ్రాన్సెస్కో మే వెల్లడించిన “ఉద్యోగాలు లేని వృద్ధి” హెచ్చరికలను పునరుద్ఘాటిస్తోంది. ఏఐ సంబంధిత ఉద్యోగ కోతల భయాలు ఇటీవల తగ్గుముఖం పట్టడానికి ప్రధాన కారణం ఏఐ స్వీకరణ ఇంకా ప్రారంభ దశలోనే ఉండటమేనని చెప్పవచ్చు. ప్రస్తుతం అమెరికాలోని కంపెనీలలో కేవలం 23 శాతం మాత్రమే ఏఐని తమ రోజువారీ సాధారణ పనివిధానంలో చేర్చాయి. అంతేకాకుండా, ప్రస్తుతానికి కార్మిక మార్కెట్ స్థిరంగా ఉండటంతో కంపెనీలు తీవ్రమైన ఉద్యోగ కోతలకు పూనుకోవడం లేదు. ఛాలెంజర్ నివేదికల ప్రకారం ఏఐ ఆధారిత ఉద్యోగ కోతలు తగ్గడం, మీడియా కవరేజ్ పడిపోవడం దీనికి సంకేతం. అయితే ఈ ప్రశాంతత తాత్కాలికమేనని, భవిష్యత్తులో వచ్చే ఏకైక చక్రీయ ఆర్థిక మందగమనం లేదా మాంద్యం కంపెనీల ఆటోమేషన్ ప్రయత్నాలను ఒక్కసారిగా వేగవంతం చేసి, ఏఐ-ఆధారిత శ్రామిక శక్తి అంతరాయం యొక్క అత్యంత తీవ్రమైన దశను ప్రారంభించవచ్చని గోల్డ్‌మన్ సాక్స్ ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు.

భారత్‌కు విజయ ‘తిలకం’.. రెండో టీ20లోనూ టీమిండియా అద్భుత విజయం



టీమిండియాకు ఓటమి తప్పదనుకున్న వేళ తెలుగు కుర్రాళ్లు అదరగొట్టారు. ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డితో కలిసి భారత వైస్ కెప్టెన్ తిలక్ వర్మ అద్భుతం చేశాడు. చివరి ఓవర్లలో మెరుపు బ్యాటింగ్‌తో మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పి న్యూజిలాండ్‌పై టీమిండియాకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. క్రైస్ట్‌చర్చ్‌లోని హేగ్లీ ఓవల్ వేదికగా శనివారం జరిగిన రెండో టీ20లో న్యూజిలాండ్ నిర్దేశించిన 181 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత జట్టు మధ్యలో తడబడినా.. తిలక్, నితీశ్ పోరాటంతో విజయాన్ని అందుకుంది. టాస్ గెలిచిన భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ బౌలింగ్ ఎంచుకున్నాడు. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 180 పరుగులు చేసింది. ఆరంభంలో భారత బౌలర్లు పైచేయి సాధించారు. టిమ్ సీఫెర్ట్ (7), డారిల్ మిచెల్ (6), ఫిన్ అలెన్ (16) త్వరగా వెనుదిరిగారు. అర్ష్‌దీప్ సింగ్ రెండు వికెట్లు తీయగా.. ప్రిన్స్ యాదవ్, భువనేశ్వర్ కుమార్, నితీశ్ కుమార్ రెడ్డి చెరో వికెట్ పడగొట్టారు. అయితే గ్లెన్ ఫిలిప్స్, డెవాన్ జాకబ్స్ భారత బౌలర్లను దీటుగా ఎదుర్కొన్నారు. ఫిలిప్స్ 43 బంతుల్లో 70 పరుగులు చేయగా, జాకబ్స్ 46 బంతుల్లో 58 పరుగులతో రాణించాడు. వీరిద్దరూ నాలుగో వికెట్‌కు 116 పరుగులు జోడించి న్యూజిలాండ్‌ను పటిష్ఠ స్థితికి చేర్చారు. చివర్లో మైకేల్ బ్రేస్‌వెల్ రెండు బంతుల్లోనే 10 పరుగులు చేయడంతో ఆతిథ్య జట్టు 180 పరుగుల స్కోరు సాధించింది.181 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. సంజూ శాంసన్ (14), వైభవ్ సూర్యవంశీ (4) త్వరగా ఔటయ్యారు. అభిషేక్ శర్మ (27), శ్రేయస్ అయ్యర్ (7) కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయారు. దీంతో భారత్ పరుగుల కోసం ఇబ్బంది పడింది. కీలక సమయంలో వికెట్లు కోల్పోవడంతో మ్యాచ్ న్యూజిలాండ్ చేతుల్లోకి వెళ్లినట్లు కనిపించింది. ఆ సమయంలో తిలక్ వర్మ, నితీశ్ కుమార్ రెడ్డి (26 నాటౌట్) బాధ్యత తీసుకున్నారు. తిలక్ (51 నాటౌట్: 6 ఫోర్లు, 1 సిక్స్) తనదైన శైలిలో బౌండరీలు బాదుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించగా, నితీశ్ భారీ షాట్లతో అతడికి అండగా నిలిచాడు. చివరి ఓవర్లలో వీరిద్దరి దూకుడుతో భారత్ విజయానికి చేరువైంది. చివరి ఓవర్‌కు ముందు 10 పరుగులు అవసరమైన దశలోనూ ఒత్తిడికి లోనుకాకుండా ఆడిన ఈ జోడీ లక్ష్యాన్ని అందుకుంది. ఈ విజయంతో భారత్ ఐదు టీ20ల సిరీస్‌లో 2-0 ఆధిక్యాన్ని అందుకుంది. తొలి మ్యాచ్‌లోనూ న్యూజిలాండ్ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని ఛేదించిన టీమిండియా, రెండో మ్యాచ్‌లోనూ ఒత్తిడిని తట్టుకుని గెలవడం విశేషం. కీలక సమయంలో తెలుగు కుర్రాళ్లు తిలక్ వర్మ చూపిన పోరాటం, నితీశ్ రెడ్డి ఇచ్చిన సహకారం భారత విజయానికి ప్రధాన బలంగా నిలిచాయి.

స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లకు బిగ్ అలర్ట్

వచ్చే వారం షేర్ల కొనుగోలుపై నిపుణులు కీలక సూచన..



భారత ఈక్విటీ మార్కెట్లు అక్టోబర్ 23, శుక్రవారం నాటి అంతిమ ట్రేడింగ్‌లో తీవ్రమైన విక్రయాల ఒత్తిడికి గురయ్యాయి. వరుసగా నాల్గవ సెషన్‌లోనూ పతనాన్ని కొనసాగిస్తూ ప్రధాన సూచీలు నష్టాలతో ట్రేడింగ్‌ను ముగించాయి. ఇంట్రాడేలో ఒక దశలో నిఫ్టీ 22,400 స్థాయికి దిగువకు జారినప్పటికీ.. చివరి నిమిషంలో కోలుకుని 22,600 మార్కు వద్ద స్థిరపడగలిగింది.సెషన్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 125.56 పాయింట్లు (0.17 శాతం) తగ్గి 73,123.83 వద్ద ముగియగా.. నిఫ్టీ 87.65 పాయింట్లు (0.39 శాతం) క్షీణించి 22,600.00 వద్ద నిలిచింది. అయితే, రోజు కనిష్ట స్థాయిలతో పోలిస్తే సెన్సెక్స్ 670 పాయింట్లు, నిఫ్టీ 228 పాయింట్లు మేర కోలుకోవడం కొంత ఊరటనిచ్చే అంశంగా చెప్పుకోవచ్చు. వారపు ప్రాతిపదికన చూస్తే సెన్సెక్స్ 2 శాతం (1,575 పాయింట్లు), నిఫ్టీ 2.35 శాతం నష్టపోయి తమ రెండు వారాల లాభాల పరంపరకు ముగింపు పలికాయి. విస్తృత మార్కెట్లలో పతనం మరింత ఘోరంగా ఉంది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ ఈ వారంలో దాదాపు 6 శాతం కుప్పకూలింది. ఇది అక్టోబర్ 2024 తర్వాత దారుణమైన వారపు నష్టం కాగా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 7 శాతానికి పైగా పడిపోయి ఫిబ్రవరి 2025 తర్వాత అతిపెద్ద పతనాన్ని చవిచూసింది. పశ్చిమ ఆసియాలో రోజురోజుకూ ముదురుతున్న యుద్ధ మేఘాలు, బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు $115 మార్కుకు చేరడం దేశీయ మార్కెట్లను కుదిపేసింది. అధిక చమురు ధరల వల్ల దిగుమతుల ద్రవ్యోల్బణం పెరిగి కార్పొరేట్ కంపెనీల మార్జిన్లు దెబ్బతింటాయన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. వచ్చే వారం మార్కెట్ మరింత పడిపోతుందా.. అమెరికా షేర్ల పతనంతో పెరుగుతున్న టెన్షన్.. విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల నిరంతర అమ్మకాలు సెంటిమెంట్‌ను మరింత దిగజార్చాయి. ఐటీ స్టాక్స్ సానుకూల త్రైమాసిక అంచనాలతో రాణించినప్పటికీ, మెటల్, రియల్టీ, డిఫెన్స్, కెమికల్, ఎనర్జీ రంగాలు అత్యధికంగా 7 శాతం వరకు పతనమై సూచీలపై తీవ్ర ఒత్తిడి తెచ్చాయి. మార్కెట్ నిపుణుల సాంకేతిక విశ్లేషణ ప్రకారం.. వరుస పతనాల తర్వాత నిఫ్టీ ప్రస్తుతం 22,200-22,400 వద్ద ఉన్న కీలక మద్దతు జోన్‌కు చేరింది. ఒకవేళ ఈ స్థాయి విఫలమైతే నిఫ్టీ 21,700 వరకు పడిపోయే ప్రమాదం ఉంది. పైకెళ్లే క్రమంలో 22,900 పైన నిలదొక్కుకుంటేనే 23,300 వైపు పుల్‌బ్యాక్ ర్యాలీ సాధ్యమవుతుంది. హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ నిపుణుల ప్రకారం.. శుక్రవారం నాటి రోజువారీ చార్టులో భారీ బేర్ క్యాండిల్ ఏర్పడింది. గురువారం నాటి డోజీ ప్యాటర్న్ కనిష్ట స్థాయి 22,554ని దాటడంతో స్వల్పకాలిక ట్రెండ్ ప్రతికూలంగా మారింది. ప్రస్తుతం 22,200-22,300 స్థాయిలు మద్దతుగా పనిచేస్తుండగా, 22,800 వద్ద బలమైన నిరోధకత ఎదురవుతోంది. కోటక్ నియో టెక్నికల్ రీసెర్చ్ విశ్లేషణ ప్రకారం.. తక్షణ నిరోధక జోన్‌గా ఉన్న 20-రోజుల మూవింగ్ యావరేజ్ (నిఫ్టీకి 22,700 / సెన్సెక్స్‌కు 73,700) దాటితేనే పుంజుకునే అవకాశం ఉంది. అలా జరిగితే 23,000-23,200 / 74,000-74,600 స్థాయిలకు చేరుకోవచ్చు. లేదంటే మళ్లీ 22,200-22,400 / 72,800-73,400 స్థాయిలకు పడిపోవచ్చు. బ్యాంక్ నిఫ్టీకి 55,000 కీలక స్థాయి కాగా, దానికంటే దిగువకు పడిపోతే 53,200 వరకు జారే ప్రమాదం ఉంది. ప్రస్తుత అస్థిరత దృష్ట్యా ట్రేడర్లు రిస్క్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి పెట్టాలని, దీర్ఘకాలిక ఇన్వెస్టర్లు బలమైన లార్జ్-క్యాప్ స్టాక్స్‌ను విడతల వారీగా కొనుగోలు చేయవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

ఒక్క ఓవర్ చాలు.. మ్యాచ్ మనవైపు తిప్పుకోవచ్చని నమ్మాం: నితీశ్ కుమార్ రెడ్డి



న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో ఒక్క భారీ ఓవర్ వస్తే చాలు, మ్యాచ్ ఫలితాన్ని మనవైపు తిప్పుకోవచ్చనే బలమైన నమ్మకంతోనే తాము ఆడామని భారత యువ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి వెల్లడించాడు. శనివారం హేగ్లీ ఓవల్ మైదానంలో జరిగిన ఉత్కంఠభరిత పోరులో, ఓటమి అంచున ఉన్న టీమిండియాను తిలక్ వర్మతో కలిసి నితీశ్ అద్భుత భాగస్వామ్యంతో విజయతీరాలకు చేర్చాడు. ఈ గెలుపుతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.181 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్, ఒకానొక దశలో 70 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆపై 15వ ఓవర్లో నమన్ ధీర్ కూడా పెవిలియన్ చేరడంతో టీమిండియా ఓటమి ఖాయమనిపించింది. ఆ క్లిష్ట సమయంలో క్రీజులోకి వచ్చిన నితీశ్ (26లి), తిలక్ వర్మతో (51లి) కలిసి మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. ఈ తెలుగు ఆటగాళ్ల ద్వయం ఏడో వికెట్‌కు కేవలం 30 బంతుల్లోనే 69 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్ తరఫున ఏడో వికెట్‌కు ఇదే అత్యధిక భాగస్వామ్యం కావడం విశేషం.మ్యాచ్ అనంతరం నితీశ్ మాట్లాడుతూ, “నేను క్రీజులోకి వచ్చినప్పుడు మా ఇద్దరి మధ్య ఒకటే చర్చ జరిగింది. ఒక్క భారీ ఓవర్ పడితే చాలు, ఒత్తిడి మొత్తం బౌలర్ల వైపు మళ్లుతుందని మేం బలంగా నమ్మాం. టీ20 ఫార్మాట్‌లో అదే కీలకం. వికెట్ల మధ్య చురుగ్గా పరుగెత్తాం, మంచి బంతులకు కూడా రెండు పరుగులు తీశాం. చెత్త బంతులను బౌండరీలకు తరలించాం. దీంతో బౌలర్లు ఒత్తిడికి గురవడం మేం గమనించాం. అక్కడే మ్యాచ్ మా చేతుల్లోకి వచ్చింది” అని వివరించాడు.చివరి ఐదు ఓవర్లలో 68 పరుగులు అవసరమైన దశలో, 18వ ఓవర్‌లో 17, 19వ ఓవర్‌లో 18 పరుగులు రాబట్టారు. చివరి ఓవర్‌లో 11 పరుగులు అవసరం కాగా, ప్రొఫెషనల్ ఆటతీరుతో నితీశ్ కుమార్ రెడ్డి, తిలక్ వర్మ విజయాన్ని ఖాయం చేశారు. “ఆ సమయంలో ప్రశాంతంగా ఉండటం ముఖ్యం. బౌలర్ ఎలా బౌలింగ్ చేస్తాడో అంచనా వేయాలి. క్రీజులో నిలబడితే సరైన సమయం అదే వస్తుంది. ప్రతిసారీ ఇది జరగకపోవచ్చు, కానీ నమ్మకంతో ఆడాలి” అని నితీశ్ తెలిపాడు.ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఎలాంటి సందేశం పంపారని అడగ్గా, “గంభీర్ సార్ ఎప్పుడూ ఒకటే చెబుతారు. ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా మనల్ని మనం నమ్ముకోవాలని అంటారు. మేం అదే చేశాం. మాపై ఎలాంటి అదనపు ఒత్తిడి పెట్టలేదు” అని నితీశ్ పేర్కొన్నాడు. ఈ మ్యాచ్‌తో కివీస్ బౌలర్లు మాట్ హెన్రీ, డఫ్ఫీ తమను తీవ్రంగా ఒత్తిడిలోకి నెట్టారని, కానీ చివరికి తాము విజయం సాధించడం ఆనందంగా ఉందని అన్నాడు. ఇరు జట్ల మధ్య మూడో టీ20 అక్టోబర్ 27న వెల్లింగ్‌టన్‌లో జరగనుంది.

వాహనదారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్న చమురు మంటల సెగలు

పెట్రోల్,డీజిల్ ధరలపై బిగ్ సస్పెన్స్..



పశ్చిమ ఆసియాలో రోజురోజుకూ తీవ్రమవుతున్న సైనిక ఉద్రిక్తతలు, వ్యూహాత్మక జలసంధులలో చమురు ట్యాంకర్లపై వరుస దాడిల పరంపర ప్రపంచ ఇంధన మార్కెట్లను కుదిపేస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు అదుపుతప్పి దాదాపు ఆరు నెలల గరిష్ట స్థాయికి దూసుకెళ్లాయి. సరఫరా వ్యవస్థలకు తీవ్ర అంతరాయం కలుగుతుందన్న ఆందోళనల మధ్య ఇన్వెస్టర్లలో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. శుక్రవారం నాటి ట్రేడింగ్ ముగింపు సమయానికి అంతర్జాతీయ బెంచ్‌మార్క్ అయిన బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ బ్యారెల్‌కు $3.55 పెరిగి (3.14% వృద్ధితో) $116.72 వద్ద ముగిసింది. గతేడాది ఏప్రిల్ తర్వాత ఈ స్థాయిలో ధరలు నమోదుకావడం ఇదే ప్రథమం. అమెరికాకు చెందిన వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ ముడి చమురు ధర 3.8% ($3.80) బలపడి బ్యారెల్‌కు $103.27కు చేరుకుంది. ఈ వారంలో మొత్తం మీద బ్రెంట్ చమురు సుమారు 6% మేర ఎగబాకడం గమనార్హం. సౌదీ అరేబియా సహా గల్ఫ్ జలాల్లో ఇరాన్ మద్దతు ఉన్న హౌతీ తిరుగుబాటుదారులు దాడులను తీవ్రతరం చేయడమే ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. సౌదీ రాజధాని రియాద్‌ను లక్ష్యంగా చేసుకుని ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణులను, డ్రోన్లను కూల్చివేసినట్లు సౌదీ సంకీర్ణ దళాలు వెల్లడించాయి. మరోవైపు భద్రతా కారణాల దృష్ట్యా ధహ్రాన్‌లోని తమ ప్రధాన కార్యాలయాన్ని ఖాళీ చేసి రిమోట్‌గా పనిచేయాల్సిందిగా చమురు దిగ్గజం ‘సౌదీ అరామ్కో’ సిబ్బందిని ఆదేశించింది. ప్రపంచ చమురు రవాణాకు జీవనాడి లాంటి హోర్ముజ్, బాబ్-ఎల్-మండేబ్ జలసంధులలో వరుస నౌకా దాడులు, నౌకలపై మందుపాతరల పేలుళ్లు షిప్పింగ్ రంగంలో కలవరం సృష్టిస్తున్నాయి. ఇటీవల రెండు భారీ ఆయిల్ సూపర్‌ట్యాంకర్లు మందుపాతరలను ఢీకొనడంతో భారీగా చమురు లీకై సముద్ర తీర ప్రాంతాలు మూతపడినట్లు నివేదికలు హెచ్చరిస్తున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరల బాదుడు తప్పదా.. ఒకే ఒక్క వార్తతో 113 డాలర్లు దాటిన బ్రెంట్ క్రూడ్.. పెరుగుతున్న ఇంధన ధరలను కట్టడ



అడవి నేపథ్యంలో 'సింగ'

హీరో గోపీచంద్ మరోసారి తనదైన మాస్ అవతారంలో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన నటిస్తున్న తాజా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'సింగ' శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్నది. ఈ చిత్రం ద్వారా యాక్షన్ కొరియోగ్రాఫర్ వి.వెంకట్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నిర్మాతలు. మలయాళ నటి అనార్కలి నాజర్ కథానాయికగా నటిస్తున్నది. ఈ సినిమా షూటింగ్ యాభైశాతం పూర్తయింది. ఈ సందర్భంగా శనివారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో గోపీచంద్ చేతిలో భారీ ఆయుధాన్ని ధరించి శక్తివంతంగా కనిపిస్తున్నారు. అడవి నేపథ్యంలో నడిచే కథాంశమిదని, ప్రత్యేకంగా నిర్మించిన ఫారెస్ట్ సెట్‌లో కీలక సన్నివేశాలను తెరకెక్కించామని, డిసెంబర్‌లో తదుపరి షెడ్యూల్ ప్రారంభిస్తామని మేకర్స్ తెలిపారు. ఇంటెన్స్ యాక్షన్, ఎమోషన్స్ కలబోతగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని, గోపీచంద్ పాత్ర సరికొత్త పంథాలో ఉంటుందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: షామ్‌దత్, సంగీతం: సామ్ సీఎస్, రచన-దర్శకత్వం: వి.వెంకట్.

కొత్త ప్రపంచంలోకి అడుగుపెట్టా!

ఇటీవలే 'ది ప్యారడైజ్' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల్ని పలకరించింది అస్సామీ సొగసరి కయాదు లోహర్. ప్రస్తుతం ఈ భామ దక్షిణాదిన భారీ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. అందులో మారి సెల్వరాజ్ దర్శకత్వంలో నటిస్తున్న తమిళ చిత్రం 'మంజనాతి' ఒకటి. మహిళా ప్రధాన కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా తనను వ్యక్తిగతంగా ఎంతో ప్రభావితం చేసిందని కయాదు లోహర్ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా ఆనందం వ్యక్తం చేసింది. దర్శకుడు మారి సెల్వరాజ్‌తో కలిసి భాళీ రహదారిపై నడుస్తున్న ఫొటోను షేర్ చేసింది. 'నటిగా నేను విభిన్నమైన ప్రపంచంలోకి అడుగుపెట్టా. ఇదొక కొత్త పాఠశాల. నా వ్యక్తిత్వానికి ఎంతో దగ్గరైన పాత్ర ఇది. ఈ ప్రయాణంలో భాగం కావడం సంతోషంగా ఉంది' అని కయాదు లోహర్ తన పోస్ట్‌లో పేర్కొన్నది. ఈ చిత్రంలో మరో నాయికగా ప్రియాంక మోహన్ నటిస్తున్నది. ఇళయరాజా సంగీతాన్నందిస్తున్నారు.





మన బట్టలు, మన ఇష్టం.. కామెంట్ చేసే హక్కు వాళ్లకు ఎవరిచ్చారు?: కృతి సనన్ ఫైర్!

బాలీవుడ్‌లో మహిళలపై జరుగుతున్న ట్రోలింగ్ మరియు లింగ వివక్షపై ప్రముఖ నటి కృతి సనన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కరీనా కపూర్ ఖాన్ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న 'వాట్ విమెన్ వాంట్' షోలో పాల్గొన్న ఆమె, తన దుస్తులపై జరిగిన అనవసర రాద్ధాంతం గురించి ఓపెన్‌గా మాట్లాడారు. ఇటీవల ఒక ప్రకటనలో తాను ధరించిన డ్రెస్ జాతీయ స్థాయిలో చర్చనీయాంశం కావడం, ఏకంగా ప్రైమ్‌టైమ్ న్యూస్ డిబేట్లు జరగడం తనను తీవ్రంగా షాక్‌కు గురిచేసిందని కృతి తెలిపారు. సాధారణంగా ఇలాంటి విమర్శలను తాను పట్టించుకోనప్పటికీ, మహిళలను చిన్న విషయాలకే టార్గెట్ చేయడం పెరిగిపోవడంతో స్పందించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. మహిళలు ఎలాంటి దుస్తులు ధరించాలనేది పూర్తిగా వారి వ్యక్తిగత స్వేచ్ఛ అని, ఇతరులకు ఆ హక్కు ఎవరిచ్చారని కృతి నిలదీశారు. లావుగా ఉన్నా, సన్నగా ఉన్నా, కాస్త బరువు పెరిగినా బాడీ షేమింగ్ చేయడం, అనవసరమైన కామెంట్లు విసరడం పరిపాటిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా నెగెటివిటీని తట్టుకోలేక కామెంట్ సెక్షన్ ఆఫ్ చేసేయమని సోదరి సలహా ఇచ్చినా, ఎవరికీ భయపడి తాను వెనక్కి తగ్గేది లేదని తేల్చిచెప్పారు. కృతి ధైర్యవంతమైన వ్యాపార వైఖరిని కరీనా కపూర్ ఖాన్ పూర్తిగా సమర్థించారు. చిన్నపాటి శారీరక మార్పులకు కూడా జనం ముందు వివరణ ఇచ్చుకోవాల్సిన దుస్థితి నేడు నెలకొందని ఆందోళన వ్యక్తం చేస్తూ, కృతి స్పందించిన తీరు ఎంతో అభినందనీయమని ప్రశంసించారు.



స్త్రీ సామ్రాజ్య నాయకి

అధికారం, వారసత్వం, ప్రతీకారం నేపథ్యంతో సాగే గ్యాంగ్‌స్టర్ కథాంశంతో రూపొందిన వెబ్‌సిరీస్ 'అక్క'. ఇందులో మాతృస్వామ్య సామ్రాజ్యానికి నాయకత్వం వహించే 'భవానీ అక్క'గా కీర్తి సురేశ్ నటించారు. రాధికా ఆప్టే కీలకపాత్రధారి. యశ్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మించిన ఈ వెబ్‌సిరీస్‌కు ధర్మరాజ్‌శెట్టి దర్శకుడు. ఈ నెల 30న నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానున్నది. ఈ సందర్భంగా ఈ సిరీస్ ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేశారు. తరతరాలుగా మహిళలే ముందుండి నడిపిస్తూ, తమ అధికారాన్ని, ఆధిపత్యాన్ని కాపాడుకుంటున్న పేర్రూరు అనే రాజ్యంలో జరిగే ఆసక్తికరమైన అంశాల చుట్టూ ఈ సిరీస్ నడుస్తుందని ట్రైలర్ చెబుతున్నది. వారసత్వానికీ, ఆధిపత్యానికీ మధ్య పోరాటంగా ఈ సిరీస్ సాగుతుందని, ఇద్దరు శక్తివంతమైన మహిళల మధ్య సాగే పోరాటమే ఈ సిరీస్ అని మేకర్స్ తెలిపారు. వారసత్వాన్ని కాపాడుకునేందుకు ఎంతదూరమైన వెళ్లే వ్యక్తిగా ఇందులో కనిపిస్తానని, ఇది సవాళ్లతో కూడుకున్న పాత్ర అని, కథ సాగే కొద్దీ తన పాత్రలో విభిన్న కోణాలు చూస్తారని కీర్తి సురేశ్ తెలిపారు. తన్వీ ఆజ్మీ, మహేశ్ మంజ్రేకర్, అన్నమన్ పుష్కర్, మోనికా పన్వార్ ఇందులో ఇతర పాత్రధారులు.

పాకిస్థాన్ ఏజెంట్ ఇండియా వస్తే..

నటీనటులు: ఆయుష్మాన్ ఖురానా, సారా అలీఖాన్, ముకుల్ దేవ్, గుల్షన్ గ్రోవర్, రామ్ కపూర్, రాహుల్ బోస్, బ్రిజేంద్ర కాల్ తదితరులు
దర్శకత్వం, రచన: ఆకాశ్ కౌశిక్
నిర్మాతలు: కరణ్ జోహార్, అదార్ పూనావాలా, గునీత్ మోంగా, అపూర్వ మెహతా, అచిన్ జైన్
విడుదల తేదీ: 23-10-2026
జానర్: స్పై యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్

కథ

భారత యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్‌లో విక్రాంత్ (ఆయుష్మాన్ ఖురానా) ఒక కీలకమైన ఏజెంట్. ఉగ్రవాది మసూద్ అజార్ (ముకుల్ దేవ్) దేశంలో అలజడి సృష్టించేందుకు వేసిన పన్నాగాన్ని విక్రాంత్ అడ్డుకుంటాడు. అయితే మసూద్‌ను పట్టుకునే ప్రయత్నంలో విక్రాంత్ సరిహద్దులు దాటి పాకిస్థాన్‌లోకి అడుగుపెడతాడు. అక్కడ ఊహించని విధంగా పాక్ ఆర్మీ అతడిని తమ అత్యంత నమ్మకస్థుడైన ఏజెంట్ 'బిలాల్ అహ్మద్'గా ప్రకటిస్తుంది. తిరిగి భారతదేశానికి వచ్చాక విక్రాంత్ ప్రవర్తనపై ఏటీఎస్ చీఫ్ ఆర్దీ బర్మన్ (రాహుల్ బోస్)కు అనుమానం కలుగుతుంది. సరిగ్గా అదే సమయంలో జరిగిన ఒక కారు ప్రమాదంలో విక్రాంత్ తలకు బలమైన గాయమై తన గతం పూర్తిగా మరచిపోతాడు. పాకిస్థాన్ పన్నిన కుట్ర ఏంటి? గతం మరిచిన ఆ ఏజెంట్ ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నాడు? చివరకు ఏం జరిగిందనేదే ఈ చిత్ర కథ.

విశ్లేషణ

ఇటీవల కాలంలో వచ్చిన స్పై థ్రిల్లర్లకు పూర్తి భిన్నంగా, సరికొత్త కామెడీ జోనర్‌లో దర్శకుడు ఆకాశ్ కౌశిక్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. లాజిక్‌ల గురించి ఎక్కువగా ఆలోచించకుండా చూస్తే, ఈ సినిమా మొదటి నుంచి చివరి వరకు చక్కటి వినోదాన్ని పంచుతుంది. సినిమా ప్రారంభం నుంచే కామెడీ డోస్ మాములుగా ఉండదు. విక్రాంత్ పాక్ ఏజెంట్‌గా మారడం, ఆ తర్వాత రోడ్డు ప్రమాదంలో గతం మరచిపోవడం వంటి సన్నివేశాలు థియేటర్లలో నవ్వులు పూయిస్తాయి. ముఖ్యంగా ఆసుపత్రి ఎపిసోడ్ మరియు పాక్ ఏజెంట్ల గందరగోళం ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తాయి. సెకండాఫ్‌లో వినోదం మోతాదు కొద్దిగా తగ్గి, కథ సీరియస్ టర్న్ తీసుకుంటుంది. హీరోకి గతం గుర్తుచేయడానికి జరిగే ప్రయత్నాలు కొన్ని చోట్ల ఫస్ట్ హాఫ్ సీన్లను రిపీట్ చేసిన భావన కలిగిస్తాయి. హీరో, భార్య యమున (సారా అలీఖాన్) మధ్య వచ్చే లవ్ ట్రాక్ కొద్దిగా సాగదీసినట్లు అనిపిస్తుంది. ప్రీ-క్లైమాక్స్‌లో వచ్చే ఊహించని ట్విస్ట్ కథకు మంచి ముగింపునిస్తుంది. దర్శకుడు ఈ సినిమాను ఒక సీరియస్ యాక్షన్ డ్రామాగా కాకుండా పూర్తి స్థాయి ఎంటర్‌టైనర్‌గా మలచడంలో సఫలమయ్యారు.

నటీనటులు

గతం మరిచిన ఏజెంట్‌గా ఆయుష్మాన్ ఖురానా తన అద్భుతమైన టైమింగ్‌తో సినిమాను తన భుజాలపై మోశారు. నవ్వులు పంచుతూనే యాక్షన్ సీన్లలోనూ ఆకట్టుకున్నారు. ఉగ్రవాది పాత్రలో ముకుల్ దేవ్ నవ్వులు పూయించారు. రాహుల్ బోస్, సారా అలీఖాన్ తమ పరిధి మేరకు చక్కటి నటన కనబరిచారు.

ప్లస్ పాయింట్లు

విపరీతమైన హాస్యం, కామెడీ టైమింగ్
ఆయుష్మాన్ ఖురానా అభినయం
ఆసక్తికరమైన ప్రథమార్ధం మరియు క్లైమాక్స్ ట్విస్ట్

మైనస్ పాయింట్లు

ద్వితీయార్ధంలో పునరావృతమైన కొన్ని సన్నివేశాలు
అక్కడక్కడా నెమ్మదించిన కథనం

చివరగా మంచి వినోదాన్ని కోరుకునే ప్రేక్షకులకు 'ఉడ్తా తీర్' ఒక చక్కటి చాయిస్. లాజిక్‌లను పక్కన పెట్టి చూస్తే, ఈ వీకెండ్‌లో ఫ్యామిలీతో కలిసి హాయిగా నవ్వుకోవచ్చు!

'ఉడ్తా తీర్' రివ్యూ.!



PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040